**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

నిరంతర వార్తా ప్రవాహం




JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:330 | గురువారం జూలై 02, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

## ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలి

### శాఖల వారీగా సామర్థ్యాన్ని పెంచుకోవాలి

### అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం





ఆదాయ సమీకరణపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయ సమీకరణపై సీరియస్‌గా దృష్టి సారించాలన్నారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలని అన్నారు.
హెచ్ఎండిఎ,టిజిఐఐసి, కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్‌తో పాటు వివిధ శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలని సూచించారు. బుధవారం ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై సమీక్ష నిర్వహించిన సీఎం.. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆదాయ సమీకరణకు సంబంధించి ఛేజింగ్ సెల్ నేర్పాటు చేసుకుని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. అనుకున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖలవారీగా డిపార్ట్‌మెంట్స్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సీఎం సూచించారు. ఎఐ టెక్నాలజీని ఉపయోగించుకుని లబ్దిదారుల జాబితాను డీబీటీకి అనుసంధానం చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బ్జడెట్‌ను తయారు చేసుకోవాలన్నారు. భూసేకరణను మొదటి ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచనలు చేశారు. ఊహాజనిత బ్జడెట్ కాదని.. వాస్తవికత ఆధారంగానే బ్జడెట్‌ను రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందే అని మఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




నూతన ఆలోచనలతో

# ముందుకు సాగాలి

- జ్ఞానార్జనకు యువత ధైర్యాన్ని పెంపొందించుకోవాలి
- కేంద్ర విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవం ఘనం
- సాంకేతిక మార్పులకు అనుగుణంగా చదవాలి
- సమాజానికి తిరిగి సేవ చేయాల్సిన బాధ్యత ఉంది
- నైతిక విలువలే సంపూర్ణ అభివృద్ధికి పునాది

**అనంతపురం, జూలై 01 :** నూతన ఆలోచనలను అన్వేషించే, నూతన జ్ఞానాన్ని సంపాదించే ధైర్యాన్ని యువత పెంపొందించుకోవాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, విశ్వవిద్యాలయం ఛాన్సలర్ శంకరఆచార్య, ఉపకులపతి ఎస్.ఎ.కోరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవం ఈ యువ సంస్థ ప్రస్థానంలో ఒక కీలకమైన మైలురాయి అని అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ దార్శనికత సాకారానికి ఈ సంస్థ గణనీయంగా దోహదపడుతుందని ఆకాంక్షించారు.

**సమాజ సేవకు పునరంకితం కావాలి**

విద్యార్థుల విజయం సొంత కఠోర శ్రమతో పాటు తల్లిదండ్రుల త్యాగాలు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో రూపుదిద్దుకుంటుందని రాష్ట్రపతి తెలిపారు. అందువల్ల సమాజానికి తిరిగి సేవ చేయాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఏ రంగంలో స్థిరపడినా వారి విద్య అణగారిన వర్గాలకు బలంగా మారాలని

2లో..

## ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్లు అందచేత

# పేదలకు పెన్షన్ల పంపిణీ చేసిన హోంమంత్రి



రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కొనసాగుతోంది. ఆయా నియోజకవర్గాల్లో లబ్దిదారులకు మంత్రులు, అధికారులు పెన్షన్లను పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో పాత పెద్దిరెడ్డి వారి వీధిలో హోం మంత్రి అనిత పెన్షన్లను పంపిణీ చేశారు. వర్షంలో కూడా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను లబ్దిదారులకు అందజేశారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాయకరావుపేట వార్డుల్లో పర్యటించిన అనిత.. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
మామిడిపండ్లు అమ్మే పైడమ్మతో హోం మంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. ఆపై ఆమె వద్ద పండ్లను కొనుగోలు చేశారు. పాయకరావుపేటలో రోడ్డుపక్కన టిఫిన్ షాపు నిర్వాహకురాలిని పలకరించారు. అక్కడే స్థానిక నాయకులతో కలిసి అనిత గారెలు తిన్నారు. అనంతరం పాయకరావుపేట ఖఊఅలో నూతన భవనాన్ని హోం మంత్రి అనిత ప్రారంభించారు.

# స్వర్ణాంధ్ర-2047 దిశగా అడుగులు

- ఇన్నోవేషన్ టెక్నాలజీకి గమ్యస్థానంగా ఏపీ
- యువత ఉద్యోగాల సృష్టికర్తలుగా ఎదగాలి
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం స్ఫూర్తిదాయకం
- కఠిన మార్గాన్ని ఎంచుకున్న వారికే విజయం
- అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవం






# ఇజ్జత్ పోయేదానికి ఢిల్లీకి ఎందుకు వెళ్లాలి

- తెలంగాణను పదేపదే కించ పరుస్తున్న రేవంత్
- కాళేశ్వరంపై ప్రపంచమంతా అభినందిస్తే...విమర్శలా
- కోటి ఎకరాల మాగాణంగా కెసిఆర్ తీర్చిదిద్దారు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై మేం చర్చకు సిద్ధమే
- తేదీ సమయం చెబితే రావడానికి రెడీగా ఉన్నాం

2లో

## రాష్ట్రంలో అమరావతి దోపిడీ, మామిడి

# రైతుల సంక్షోభం

- అమరావతి నిర్మాణ వ్యయంలో భారీ అవినీతి
- కర్ణాటక తరహాలో మామిడి రైతులకు రక్షణ కరవు
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో అరాచక పాలన
- వ్యవస్థల దుర్వినియోగం, సీసీ ఫుటేజీల మాయం
- ధరల స్థిరీకరణ నిధి భ్రష్టు, ఉచిత బీమా రద్దు



**తాడేపల్లి, జూలై 01 :** రాష్ట్రంలో అమరావతి దోపిడీ, మామిడి రైతుల సంక్షోభంపై వైయస్.జగన్మోహన్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. చంద్రబాబు కొత్త సెక్రటేరియట్ కోసం చదరపు అడుగుకు రూ.20,439 ఖర్చు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారన్నారు. హైదరాబాద్, బెంగళూరుల్లో నిర్మాణ ఖర్చు రూ.4,500 మాత్రమేనని, అమరావతిలో నేషనల్ హైవేల కన్నా రెట్టింపు ఖర్చు చూపిస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. భూములు ఇవ్వని రైతులను వేధిస్తూ, బినామీల కోసం బలవంతంగా భూములు లాక్కుంటున్నారని మండిపడ్డారు.

2లో

# వైఫల్యాలపై దృష్టి మరల్చే ఎత్తులు

- రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీసారు
- అన్నదాతల అసలు సమస్యలపై పట్టింపేది
- వైఫల్యాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం
- సిఎం రేవతంంకు హరీష్ రావు సవాల్



2లో

# రాష్ట్రంలో నెల్లూరు జిల్లా నంబర్ వన్

**మౌలిక వసతులు, పింఛన్ల పంపిణీ**

తాగునీరు, పట్టణ సేవలు, మౌలిక వసతులు, స్ట్రీట్ లైట్లు, అన్న క్యాంటీన్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ రంగాల్లో జిల్లా రాష్ట్ర సగటు కంటే మెరుగైన ఫలితాలు సాధించిందని ముఖ్యమంత్రి తెలిపారు. పింఛన్ల పంపిణీలో 91 శాతం ప్రజా సంతృప్తి నమోదుకావడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధిలో మంచి ఫలితాలు సాధించిన పంచాయతీరాజ్ శాఖ అధికారులను, రీసర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి రాష్ట్రంలో ముందంజలో నిలిచిన రెవెన్యూ శాఖ అధికారులను ప్రత్యేకంగా ప్రశంసించారు.

**వివిధ ప్రభుత్వ శాఖల ప్రగతి**

సీఎంఆర్ఎఫ్, ఆర్వోఆర్ సేవలు, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ, ఎఫ్లైన్ సర్వే, దేవాదాయ శాఖ పనితీరు సంతృప్తికరంగా ఉందని చంద్రబాబు తెలిపారు. ఆలయాల అభివృద్ధితో భక్తుల రద్దీ పెరిగిందని పేర్కొన్నారు. రవాణా శాఖ, ఆర్టీసీ సేవలు, రేషన్, దీపం పథకాల అమలులో జిల్లా మంచి పురోగతి సాధించిందని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు మెరుగ్గా ఉందని, వైద్యారోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ పనితీరు ఆదర్శవంతంగా ఉందని తెలిపారు.

**ఆరోగ్య సంరక్షణకు సంజీవని**

ఆగస్టు 15 నుంచి ప్రజల ఆరోగ్య రక్షణ కోసం సంజీవని ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఫైర్ సర్వీసెస్ రాష్ట్ర సగటు కంటే 13 శాతం మెరుగైన ఫలితాలు సాధించాయని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, గంజాయి నియంత్రణ, మహిళలపై నేరాల అరికట్టడంలో పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తోందని అభినందించారు. పాఠశాల విద్య, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ సేవలు మెరుగ్గా ఉన్నాయని పేర్కొన్నారు.

**రైతు సేవలు, సంక్షేమ పథకాలు**

వ్యవసాయ శాఖ పనితీరు ఎంతో బాగుందని, రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నారని సీఎం తెలిపారు. బీసీ వెల్ఫేర్ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ సంస్థలు సానుకూల రేటింగ్ సాధించాయని చెప్పారు. జిల్లాలో యానాదులు అధిక సంఖ్యలో ఉన్నందున వారి సంక్షేమం కోసం ఐటీడీఏ సమర్థవంతంగా పనిచేస్తోందని వివరించారు. ఇరిగేషన్, క్రీడలు, మత్స్యశాఖ, గనులు, పేదల గృహాల నిర్మాణ కార్యక్రమాల్లో జిల్లా మంచి ఫలితాలు సాధించిందన్నారు.

**అధికారులకు ముఖ్యమంత్రి పిలుపు**

అత్యంత ప్రాధాన్యత గల ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు మంచి పనితీరు కనబరిచారని సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 57 సేవల మూల్యాంకనంలో జిల్లా నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నాయకత్వంలో యంత్రాంగం ఆదర్శవంతంగా పనిచేసిందని ప్రశంసిస్తూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి ప్రతి సేవలో 90 శాతానికి పైగా సానుకూల రేటింగ్ సాధించాలని పిలుపునిచ్చారు.

## ఆరోగ్యమే నిజమైన సంపద లైఫ్ హాస్పిటల్ వైద్యులు క్రిటికల్ కేర్ డయాబెటిక్ కౌన్సిలర్ భాను రామగిరి

జన సముద్రం నందిపేట్ జడల గంగాధర్1



మనుషులకు ఆరోగ్యమై నిజమైన సంపద ఒకప్పుడు అంటూ వ్యాధులు ప్రజలకు ఆరోగ్యానికి ప్రధాన సవాలుగా ఉండేవి కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది మధుమేహం రక్తపోటు ఉబ్బకాయ గుండెజబ్బులు కొవ్వు కాలేయం ఫ్యాటీ లివర్ కొన్ని రకాల క్యాన్సర్ వంటి జీవసేలి సంబంధిత వ్యాధులు ప్రతి కుటుంబంలో కనిపిస్తున్నాయి సాంకేతికత పెరగడం వల్ల శారీరక శ్రమ తగ్గిపోయింది పాస్పోర్ట్ ప్రోస్టేజ్ ఆహారాల వినియోగం పెరిగింది నిద్ర సమయం తగ్గింది ఒత్తిడి జీవనంలో భాగమైపోయింది ఈ మార్పులన్నీ కలిసి ఆరోగ్యానికి నెమ్మదిగా దెబ్బతీస్తున్నాయి ఆరోగ్యకరమైన జీవితం కోసం పెద్ద పెద్ద మార్పులు అవసరం లేదు చిన్న చిన్న మంచి అలవాట్లు చాలు ప్రతిరోజు కనీసం 30 నిమిషాలు నడక వ్యాయామం చేయడం సమతుల్య ఆహారం తీసుకోవడం తగినంత నీరు తాగడం సమయానికి నిద్రపోవడం వంటి చర్యలు అనేక వ్యాధులు దూరం చేయగలయి

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లతో కుటుంబాలకు భరోసా





పుల్లలచెరువు, జులై 2 ( జనసముద్రం న్యూస్ )

ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ లు ఎన్నో కుటుంబాలకు భరోసా అని మండల టిడిపి అధ్యక్షులు పోట్ల గోవిందు అన్నారు. పులలచెరువు మండలంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎలక్షన్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని ఐటివరం గ్రామంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గోవిందు మాట్లాడుతూ వృద్ధాప్య, దివ్యాంగుల, వితంతు తదితర పెన్షన్ల ద్వారా పలు కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు మాదినీడి బ్రహ్మయ్య, నల్లపాటి ఏడుకొండలు, మాదినీడి పుల్లారావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



జనసముద్రంన్యూస్, మాచర్ల, జులై 1;

మాచర్ల పట్టణంలోని పదో వార్డు 63వ బూత్ నందు మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాష, సచివాలయ సిబ్బంది మరియు వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## భీమ్‌గల్ విద్యుత్ శాఖ ఎడిగా రాజేందర్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండల విద్యుత్ శాఖ నూతన అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏడీ)గా రాజేందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇన్‌చార్జి ఏడీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ పరిపాలన కొనసాగుతుండగా, ప్రభుత్వం ఇటీవల రాజేందర్ రెడ్డిని శాశ్వత ఏడీగా నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం విద్యుత్ శాఖ టౌన్ ఏఈ సత్యప్రసాద్, శాఖ అధికారులు, సిబ్బంది, లైన్‌మెన్లు రాజేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఏడీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ టౌన్ ఏఈ సత్యప్రసాద్, శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల లైన్‌మెన్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అమరావతి దోపిడీ, మామిడి రైతుల సంక్షోభం

మొదటిపేజీ తరువాయి

మరోవైపు తోతాపురి మామిడిని కిలో రూ.5లకే కొంటూ రైతులను ముంచుతున్నారన్నారు. కర్ణాటక ప్రభుత్వం కేంద్ర సహాయంతో కిలో రూ.17.50 ధర నిర్ణయించి ఆదుకుంటే, చంద్రబాబు మాత్రం తన వారైన గల్లాఫుడ్స్, శ్రీని ఫుడ్స్ ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో భాగస్వామిగా ఉండి కూడా నిధులు తేవడంలో విఫలమయ్యారన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని, విజయవాడలో సాయికృష్ణ లాకప్‌డెత్ కేసులో 18 నెలల సీసీ ఫుటేజీని మాయం చేసి నిందితులను కాపాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎరువుల కొరతతో రైతులు అగచాట్లు పడుతున్నారని, ఉచిత బీమాను రద్దు చేసి రైతులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇజ్జత్ పోయేదానికి ఢిల్లీకి ఎందుకు వెళ్లాలి

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్‌కు ఇచ్చిన అవకాశంలో 50 శాతం పూర్తయిందని.. ఇప్పటివరకు ఏం చేశారో ఆ పార్టీ చెప్పుకోలేకపోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీఆర్ అధికారం నుంచి దిగిపోయేనాటికి రూ.3.50లక్షల కోట్ల అప్పు మాత్రమే ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అప్పుల కారణంగా దిల్లీకి వెళితే ఇజ్జత్ పోతోందంటున్న సీఎం.. 72 సార్లు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రైతుభరోసా నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ చేసిన విమర్శలపై ఆయన స్పందించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా?అని సీఎం విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. తేదీ, సమయం ఫిక్స్ చేయాలన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా కేసీఆర్ తీర్చిదిద్దారు. 2014-15లో రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 26లక్షల హెకార్లు మాత్రమే. కేసీఆర్ అధికారం నుంచి దిగేపోయే నాటికి ఆ సంఖ్య 59 లక్షల హెక్టార్లకు చేరింది. కాళేశ్వరం ప్రాజెక్టును చూసి ప్రపంచమంతా ఆశ్చర్యపోయింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా ముందుకెళ్లి అద్భుతాలు చేశాం. హైదరాబాద్‌ను చూసి న్యూయార్క్‌లా ఉందని రజనీకాంత్ అన్నారు. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను చూసి ఫోన్ చేసి అభినందించారు. ఫాక్స్‌కాన్ ఛైర్మన్ కూడా గతంలో హైదరాబాద్‌పై ప్రశంసలు కురిపించారు. సీఎం రేవంత్ పదేపదే రాష్ట్రాన్ని అవమానిస్తున్నారు. మమ్మల్ని దూషించండి, కేసులు పెట్టుకోండి.. కానీ తెలంగాణను దూషించవద్దు, ప్రజల మనోస్థైర్యాన్ని దెబ్బతీయవద్దు. ఇంతటి భావదారిద్య్రం ఉన్న సీఎంను ఎప్పుడూ చూడలేదు. తెలంగాణ గొప్పతనం, ఎదుగుదల రేవంత్‌కు జీర్ణం కాకపోవచ్చు. పరిపాలన చేతగాక గత ప్రభుత్వంపై ఇంకా ఎన్ని రోజులు ఏడుపులు? సీఎం, డిప్యూటీ సీఎంకు అబద్దాలు చెప్పడంలో కూడా పొంతన లేదు. కాగ్ లెక్కలు నమ్మాలా? కాకి లెక్కలు నమ్మాలా? సీఎం, కుటుంబ సభ్యుల దోపిడీతో రాష్ట్రం ఆస్తులు కోల్పోతోంది. దండుపాళ్యం ముఠాలా కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారు. రాహుల్ బంధు, పొంగులేటి బంధు, సోదరుల బంధు బంద్ చేయాలి. అబద్దాలు ఆడటం రేవంత్‌కు జన్మహక్కు. ఈసారి ఆయనకు ప్రతిపక్ష పాత్ర కూడా మిగలదు. అద్భుతమైన ప్రగతిభవన్ ఉంటే దాన్ని వదిలేసి రూ.200 కోట్లతో మరో క్యాంపు కార్యాలయం నిర్మించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికే రూ.19 కోట్లు ఖర్చు చేశారు. కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధం. తేదీ, సమయం ఫిక్స్ చేయాలి. అసెంబ్లీనా?ప్రెస్‌క్లబ్‌లోనా?జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లోనా? ఎక్కడైనా నేను రెడీ. కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ప్రకటించిన వరంగల్ చౌరస్తానా? 2లక్షల ఉద్యోగాలు అని రాహుల్‌గాంధీ డైలాగులు కొట్టిన అశోక్‌నగర్ చౌరస్తానా? మీరొస్తారో, రాహుల్‌గాంధీ వస్తారో రండి. మీ తప్పులను గణాంకాలతో సహా బయటపెడతాం. పాలనా వైఫల్యాలను ఎండగట్టకపోతే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొంటా‘ అని రేవంత్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని తదితరులు పాల్గొన్నారు.

## వైఫల్యాలపై దృష్టి మరల్చే ఎత్తులు

మొదటిపేజీ తరువాయి

:శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేస్తూ, అన్నదాతల అసలు సమస్యలను పక్కన పెట్టేసి గొప్పలు చెప్పుకోవడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మాట్లాడేవన్నీ చేతగాని మాటలు, చెత్త వాగుడు తప్ప వాటి వల్ల రైతులకు కొత్తగా ఒరిగిందేమీ లేదన్నారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కల్లోని డొల్లతనాన్ని హరీష్ రావు ఆధారాలతో సహా ఎండగట్టారు. ఒకే సభలో ఉంటూ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారని, అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో చేసింది ఏమీ లేదు కాబట్టే ఇద్దరూ ఇష్టం వచ్చినట్లు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 2027 మార్చి 31 వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బ్జడెట్ కేటాయింపులే సుమారు రూ.82 వేల కోట్లు అయితే, జూన్ 2026 నాటికే లక్షా 56 వేల కోట్లు, లక్షా 75 వేల కోట్లు ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. బ్జడెట్‌లో లేని డబ్బును ఖర్చు చేశారా? లేక రైతులను మభ్యపెట్టడానికి కల్పిత లెక్కలు చెబుతున్నారా? అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాలను పదిసార్లు చెప్పినా అవి నిజాలు కావని, లేనివి ఉన్నట్లు చెప్తే రైతులు నమ్మరని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఓట్లు అడిగారని, తీరా అధికారంలోకి వచ్చాక ఇప్పుడు

కేవలం స్వల్పకాలిక రుణాలకే మాఫీ వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను దారుణంగా మోసం చేయడం కాదా అని హరీష్ రావు ప్రశ్నించారు. ఇదే ముందే చెప్పి ఉంటే రైతులు కాంగ్రెస్‌ను నమ్మేవారా అని అడిగారు. మేనిఫెస్టోలో ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట చెప్పడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఫేక్ ప్రచారాలు చేసుకోవడం ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రైతులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## నూతన ఆలోచనలతో ముందుకు సాగాలి

మొదటిపేజీ తరువాయి



అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలను బహూకరించారు.

**సాంకేతికతకు అనుగుణంగా మార్పు**

వేగంగా మారుతున్న ప్రపంచంలో డిగ్రీ సంపాదించడంతోనే చదువు ముగిసిపోకూడదని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు నిరంతరం అనుగుణంగా మారే తపన విద్యార్థులకు గొప్ప బలంగా మారుతుందన్నారు. నేర్చుకోవాలనే తపన, పట్టుదల, నూతన ఆవిష్కరణలు చేసే మన యువతే దేశ అమూల్యమైన జాతీయ సంపద అని కొనియాడారు. సృజనాత్మకత, బాధ్యతా భావంతో సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవాలని స్పష్టం చేశారు.

**నైతిక విలువల ఆవశ్యకత**

నిజాయితీ, కరుణ, సానుభూతి, ప్రకృతి పట్ల గౌరవం అనేవి సంపూర్ణ అభివృద్ధికి పునాదులని రాష్ట్రపతి తెలిపారు. ఈ గుణాలు జీవితాన్ని సుసంపన్నం చేసి దేశానికి తోడ్పడటానికి వీలు కల్పిస్తాయన్నారు. యువత శక్తి, ప్రతిభ ద్వారానే వికసిత భారత్ సాకారమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కాలవ శ్రీనివాసులు, అంబికా లక్ష్మీనారాయణ, పరిటాల సునీత, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-2047 దిశగా అడుగులు

మొదటిపేజీ తరువాయి

**అనంతపురం, జూలై 01 :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి గల నాయకత్వంలో విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థ



నిర్మాణం జరుగుతోందని, ఈ స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర-2047 దిశగా అడుగులు వేస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. యువత తమ కలలు, కఠోర శ్రమ ద్వారా భవిష్యత్తును నిర్వచించుకోవాలని పిలుపునిచ్చారు.

**ముర్ము జీవితం స్ఫూర్తిదాయకం**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాణం ప్రతి విద్యార్థికి ఒక గొప్ప పాఠమని లోకేష్ తెలిపారు. ఒక చిన్న గిరిజన గ్రామంలో జన్మించి, ఎన్నో వ్యక్తిగత విషాదాలను తట్టుకుని, ఉపాధ్యాయురాలిగా, గవర్నర్‌గా, నేడు దేశ రాష్ట్రపతిగా ఎదిగిన ఆమె జీవితం లక్షలాది మందికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ప్రారంభం ఎలా ఉన్నా ధైర్యమే గమ్యాన్ని నిర్ణయిస్తుందని చెప్పారు. యూనివర్సిటీ మొదటి బ్యాచ్ పట్టభద్రులుగా నిలిచిన విద్యార్థులకు, స్వర్ణ పతక విజేతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**టెక్నాలజీ గమ్యస్థానంగా ఏపీ**

ప్రపంచ మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం సిద్ధమవుతోందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ ఇన్నోవేషన్, మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ రంగాలకు గమ్యస్థానంగా మారుతోందన్నారు. సాంకేతికత, పరిశోధన, వైద్యం, పరిశ్రమల రంగాల్లో కొత్త అవకాశాలు ఆవిర్భవిస్తున్నాయని వివరించారు. నిరంతరం నేర్చుకుంటూ మార్పునకు నాయకత్వం వహించే ధైర్యవంతులదే భవిష్యత్తు అని స్పష్టం చేశారు.

**ఉద్యోగాల సృష్టికర్తలుగా మారాలి**

నేటి ప్రపంచానికి ఉద్యోగార్థులు కాకుండా, ఉద్యోగాలను సృష్టించే వారు అవసరమని లోకేష్ తెలిపారు. సౌకర్యవంతమైన మార్గాలను కాకుండా కఠినమైన మార్గాన్ని ఎంచుకునే ధైర్యం ఉన్నవారికే విజయం లభిస్తుందన్నారు. పట్టభద్రుల వేడుకతో చదువు ముగిసిపోదని, ఇది జీవితకాల అభ్యాసానికి నాంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ఏ కోరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 1, 2026:**
ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని దండేపల్లి మండలం ద్వారక గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న షెడ్యూల్డ్ తెగల బాలుర వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్య బోధన అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చేపట్టిన వసతి గృహ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసేలా అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించి ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, మూత్రశాలల పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వంటశాలను పరిశీలించి కారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలలలో





విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు.

లక్షెట్టిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీకి తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని సూచించారు.
అనంతరం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల పరిధిలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు, బూత్ స్థాయి అధికారులు, వాలంటీర్లకు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఓటరు జాబితా తయారీలో ముసాయిదా జాబితా రూపకల్పన ముఖ్యమని తెలిపారు. ఆర్టికల్ 326 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించే విధంగా ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సమగ్ర సవరణ ప్రక్రియలు భాగంగా 2002 సంవత్సరంలో ఓటు హక్కు కలిగిన వారి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తూ ప్రస్తుత సవరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 72 శాతం అనుసంధాన ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. నూతన ఓటరు నమోదు కొరకు ఫారం 6 తో పాటు డిక్లరేషన్ తీసుకుని ఓటు నమోదు చేయవచ్చని, ఓటు తొలగింపు, 2 అంతకంటే ఎక్కువ ఎపిక్ కార్డులు కలిగిన వారు ఒకే కార్డు ఉండేలా చూడాలని తెలిపారు. ఆన్లైన్ లో సైతం ఎన్యుమరేషన్ ఫారం నింపవచ్చని తెలిపారు. ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారం నింపేందుకు బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత, చదువుకున్న వారు సహాయం అందించాలని, ఒకరు ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే కలిగి ఉండేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలని తెలిపారు. మరణించిన, గ్రామం వదిలి వెళ్ళిన, 2 మించి ఓటరు కార్డులు కలిగిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత సేకరించి బి ఎల్ ఓ యాప్ లో డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారులు, జి.పి.ఓ. లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**•పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవ వేడుకలకు ఎమ్మార్పీఎస్ నేతల పిలుపు**

**ఎల్కతుర్తి జులై 01(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవంతో పాటు ఉద్యమ నిర్మాత, పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ బుధవారం పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ ఉద్యమం సామాజిక న్యాయం, మాదిగల హక్కుల సాధన, ఎస్సీ వర్గీకరణ లక్ష్యాలతో మూడు దశాబ్దాలుగా నిరంతర పోరాటం చేస్తోందని తెలిపారు. ఉద్యమానికి నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగ సేవలను స్మరించుకుంటూ ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి ఉద్యమ ఆశయాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని కోరారు.అదేవిధంగా కేక్ కటింగ్, స్వీట్ల పంపిణీ, యువతకు ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రపై అవగాహన కార్యక్రమాలు, సామాజిక న్యాయం కోసం జరిగిన పోరాటాలపై చర్చా వేదికలు నిర్వహించాలని సూచించారు.



ఉద్యమ విజయాలు, లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణపై ప్రజలకు వివరించి ఉద్యమ స్ఫూర్తిని మరింత బలోపేతం చేయాలని అన్నారు.ఎల్కతుర్తి మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ సభ్యులు, యువజనులు, మహిళలు, మాదిగ సమాజ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని అడ్డూరి అనిల్ మాదిగ పిలుపునిచ్చారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి,





**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 1, 2026:**
ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం రాత్రి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న పిన్న రాజేశ్వర్ దంపతులు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ డి.ఎ.ఓ.గా పనిచేస్తూ పదవి విరమణ పొందుతున్న పుప్పాల హనుమంతరావు దంపతులను డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులతో కలిసి శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ విధులలో నిబద్ధతతో పని చేసి టైపిస్టు నుండి తహసిల్దార్ వరకు 39 సంవత్సరాలు సేవలు అందించారని తెలిపారు. డి.ఎ.ఓ. పుప్పాల హనుమంతరావు 39 సంవత్సరాల పాటు నిరంతరాయంగా సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగి విధులలో చేరిన రోజునే పదవీ విరమణ రోజు కూడా నిర్ణయించడం జరుగుతుందని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని, పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

**•వెయ్యికి పైగా ఎకరాల్లో నాటేందుకు ప్రణాలికలు**
**•జిల్లాలో ఎరువులకు కొరత లేదు**
**•జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**•ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 01**
దీర్ఘకాలిక ఆదాయం సమకూరే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.
ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పంటల వైవిద్యం, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అలాగే రైతు వేదికలు, పీఏసీ ఎస్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు.
ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘ కాలం పాటు ఆదాయం సమకూరుతుందని వివరించారు. జిల్లాకు సరిహద్దులోని సిద్దిపేట జిల్లాలో నర్మెట్ట వద్ద ఆయిల్



పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు.
జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.
వెయ్యిపైగా ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, డ్రిప్, మొక్కలు పంపిణీ చేసే కంపెనీలు సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిపారు.
బుధవారం జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో కలిపి 34 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటామని వెల్లడించారు. గొల్లపల్లిలో రైతు రాజేందర్ రెడ్డి 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటారాని తెలిపారు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో దృష్ట్యా రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలు



సాగు చేయాలని సూచించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు. యూరియా కావలసిన రైతులు ఫెర్టిలైజర్ యాప్ లో తమ వివరాలు నమోదు చేసుకుని కొనుగోలు చేయాలని పిలుపు నిచ్చారు. రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద సహాయకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.
కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబానికి అండగా బీజేపీ వార్డు సభ్యుడు గొర్రె ప్రవీణ్ కుమార్

**•పుట్టినరోజున పేద విద్యార్థికి సైకిల్ బహుమతి**

**ఎల్కతుర్తి, జులై 01జనసముద్రం**
హనుమకొండ జిల్లాఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ వార్డు సభ్యుడు గొర్రె ప్రవీణ్ కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా సేవాభావాన్ని చాటుకున్నారు.దామెర గ్రామ పరిధిలోని తెలంగాణపల్లెకు చెందిన జింక సురేష్ దంపతుల ముగ్గురు పిల్లలు ప్రతిరోజూ సుమారు 5 కిలోమీటర్లు నడుచుకుంటూ దామెర ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి చదువుకుంటున్నారని తెలుసుకున్న ఆయన, వారి ఇబ్బందులను గుర్తించి వారికి సైకిల్ బహుకరించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, చిన్నతనంలో తాను ఎదుర్కొన్న కష్టాలు మరెవ్వరూ ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో సమాజానికి తన వంతు సేవ చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూత అందించాలనే




లక్ష్యంతో, బండి సంజయ్ కుమార్ స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్, కొమ్మిడి లచ్చిరెడ్డి, ఠాకూర్ శ్యామ్ సింగ్, అంబీరు శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ మంతుర్తి సమ్మయ్య, డా. కడారి జయపాల్, మంతుర్తి ఐలయ్య, చొప్పరి రాములు, జంపాల వేణు, నరిగె నరేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.

# దశాబ్దాల చరిత్ర గలిగిన నర్మాల ఎగువ మానేర్ ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికతీత చేపట్టాలి

**•ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించిన నర్మాల ప్రాజెక్టు పరిరక్షణ సమితి**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 01**
సిరిసిల్ల జిల్లాలో చరిత్రాత్మక ఎగువ మానేరు ప్రాజెక్ట్ దశాబ్దాల చరిత్ర కలిగి ఉంది ఈ ప్రాజెక్టు సరైన నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకోవడంతో దానిపై ఆధారపడిన రైతాంగం 18 వేల ఎకరాలు నష్టపోయే ప్రమాదం ఉందని గతంలో వచ్చిన వరదల కారణంగా ప్రాజెక్టు కింది భాగంలో ఉన్న ఆప్రాన్ పూర్తిగా



కొట్టుకుపోయిందని దీనివల్ల ప్రాజెక్టు పునాదులకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని యుద్ధ ప్రాతిపదికన అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆప్రాన్ నిర్మాణం చేపట్టవలసిన అత్యవసరం ఏర్పడిందని అలాగే ప్రాజెక్ట్ నుండి నీటి విడుదల సమయంలో ప్రవాహ ఉధృతిని తగ్గించడం అవసరమైన నీటి తోట్లు శాస్త్రీయంగా నిర్మించాలని గొలుసుకట్టు కాలువలు శిథిలమైనవి వాటిని పునః ద్దరించాలని కాలువలకు ఉన్న షెటర్లు తుప్పు పట్టి విరిగిపోయి ఉన్నందున వాటిని మార్చాలని కాల్వలకు గండ్లు పడకుండా ఇరువైపులా ప్రతిష్టమైన లైనింగ్ బంధభస్తు పనులు చేపట్టాలని మరమ్మత్తులు చేపట్టకపోవడం వల్ల దశాబ్దాలు గా కురుస్తున్న వర్షాలు ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరుతున్న మట్టి ఇసుక కారణంగా ప్రాజెక్టులోకి సగానికి పైగా పూడిక పేరుకుపోయిందని పూడిక తీయాలని స్థానిక రైకంగం ఆందోళన చెందుతుందన్నారని మానవతా దుకృతంతో నర్మాల ఎగువ మానేర్ లో పూర్తిస్థాయిలో నీటిని వినియోగించుకోవడం కోసం ప్రాజెక్ట్ లో పూడిక తీయడంతో పాటు మరమ్మత్తు పనులు చేపట్టాల్సిందిగా కమిటీ ప్రతినిధులు ఆది శ్రీనివాస్ కు విజ్ఞప్తి చేశారు, ఆది
శ్రీనివాస్ ను కలిసిన వారిలో
నర్మాల ప్రాజెక్ట్ పరి రక్షణ సమితి కన్వీనర్ గుఃటి వేణు కో కన్వీనర్ లు చాకలి రమేష్ , బొజ్జ కనకయ్య, మార్వాడి సుదర్శన్ చెన్నమనేని పురుషోత్తం రావు, బండారి బాల్ రెడ్డి, చెక్కపల్లి శ్రీనివాస్, గడ్డం వరలక్ష్మీ, లు కలిసి వినతిపత్రం అందజేశారు

# ఘనంగా డాక్టర్స్ డే వేడుకల్.



**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.
హెడ్ నర్స్ ప్రసన్న. ఆధ్వర్యంలో నర్సింగ్ ఆఫీసర్లు రేణుక, కృష్ణ లీల, మధు,దేవేందర్, నాగమణి స్వయంగా ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ డాక్టర్ నాగరాజు. అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ కేక్ కటింగ్ నిర్వహించి, శాలువాతో డాక్టర్ నాగరాజు. సత్కరించారు.
ఈ సందర్భంగా నర్సింగ్ ఆఫీసర్.
మాట్లాడుతూ, వైద్యులు అందించే సేవలు, వారి త్యాగం, అంకితభావం, మానవీయ విలువలు అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ఎన్నో ఒత్తిళ్ల మధ్య అవిశ్రాంతంగా, నిబద్ధతతో పనిచేస్తూ రోగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న వైద్యుల సేవలు అభినందనీయమన్నారు. ఎంతో పవిత్రమైన వైద్య వృత్తిలో వైద్యులు ప్రదర్శించే సేవాస్ఫూర్తి, నిబద్ధత సమాజానికి చిరకాలం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో... ఫార్మసిస్ట్ ఇందిర, గోపాల్ రెడ్డి, గుజ్జరి శీను, మునిర, అంజమ్మ.ఆనంద్. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**•ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కల్వకుర్తి నియోజకవర్గానికి పలువురి బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి



మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం వర్తించని అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు తమ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయలకు పెంచడంతోపాటు, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి,విజయ్ రాథోడ్, హరిలాల్,నరసింహ, రాములు,సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి విబిజిరామ్ జి పేరు వద్దు పాత పేరునే కొనసాగించాలి..

**•ప్రజాసంఘం నాయకులు మరియు రైతు సంఘం నాయకుల డిమాండ్.**

**దామరచర్ల మండలం.జులై 1. (జనసముద్రం న్యూస్):**
మండల కేంద్రంలో ప్రజాసంఘాల నాయకులు మరియు రైతుసంఘం నాయకుల ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయం ముందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును విబిజిరామ్ జి గా పేరు మార్చొద్దని నిరసన కార్యక్రమం చేపట్టారు,ఇట్టి సందర్భంగా దామరచర్ల మండలం రైతు సంఘం అధ్యక్షులు మాలోత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ ఇది ఉపాధి హామీ పథకం మాత్రమే కాదని ఇది ఒక చట్టం అని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పార్లమెంట్ లో 2005లో అమోదించారాని అప్పటి నుండి 2026 వరకు దేశంలో




సుమారు 18 కోట్ల మంది నిరుపేద కుటుంబాలు ఉపాధిని చూపిస్తూ వారికి జీవనోపాధిగా ఉన్న చట్టాన్ని నేడు కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరానికి బడ్జెట్ లో ప్రతిసారి కొంత కొంత కోత విధిస్తూ నేడు ఆ పేరునే విబిజిరామ్ జి గా మార్చేసి ఇప్పటికే చట్టాన్ని కాస్త పథకంగా మార్చి రానున్న కాలంలో ఈ యొక్క చట్టాన్ని పూర్తిగా తీసివేసే ఆలోచనలో నేడు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆలోచనని వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు,ఈ చట్టం వల్ల దేశంలో సుమారు 11 కోట్ల మంది కుటుంబాలు ఉపాధిని కొనసాగిస్తున్నారని వెంటనే ఈ పథకాన్ని అధిక నిధులు విడుదల చేసి రోజువారి కనీస వేతనాన్ని 500 రూపాయలు తగ్గకుండా ఉండాలని డిమాండ్ చేశారు,అదేవిధంగా రాష్ట్రంలో వ్యవసాయ రైతులకు వచ్చే సబ్సిడీలను తీసివేసి ప్రయత్నంలో రైతు డిస్కములను తీసుకొచ్చి రైతుల నడ్డి విరిచే కార్యక్రమం చేపడతా వున్నారని వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు,రాష్ట్రంలో ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ ధరలను నియంత్రించి పెండింగ్ లో ఉన్న యాసంగి రైతు భరోసా నిధులను విడుదల చేయాలని అన్నారు,ప్రజల మరియు రైతులు మరియు కార్మికుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున సమరసిల పోరాటాలు చేస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సిఐటియు నాయకులు బైరం దయానంద్,సుభాని,రవి,రైతు సంఘం నాయకులు కోటిరెడ్డి,ఖాజా మొహిద్దిన్, వెంకటయ్య, గిరిజన సంఘం నాయకులు పాపా నాయక్, శ్రీను, విజయ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమంతు,పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు బీఎల్ఓ విధుల నుంచి మినహాయింపు కల్పించాలి.

**•మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
అశ్వాపురం, జూలై 1: అంగన్వాడీ కేంద్రాల్లో సహాయకులు లేని టీచర్లను, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న టీచర్లను బీఎల్ఓ విధుల నుంచి మినహాయించాలని కోరుతూ అశ్వాపురం మండల అంగన్వాడీ టీచర్లు బుధవారం మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అనేక అంగన్వాడీ కేంద్రాల్లో సహాయకులు లేకపోవడంతో టీచర్లే కేంద్ర నిర్వహణ, చిన్నారుల సంరక్షణ, పోషకాహార పంపిణీతో



**అశ్వాపురం తహసిల్దార్ కు వినతి పత్రం అందిస్తున్న అంగన్వాడీ టీచర్లు**

పాటు అన్ని బాధ్యతలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో బీఎల్ఓ విధులకు హాజరుకావాల్సి వస్తే అంగన్వాడీ కేంద్రాలను మూసివేసి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.దీంతో చిన్నారుల తల్లులు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపేందుకు నిరాకరిస్తున్నారని, ప్రభుత్వ సేవలకు అంతరాయం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఎల్ఓ విధుల కారణంగా అంగన్వాడీ కేంద్రాలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అందువల్ల సహాయకులు లేని టీచర్లకు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న టీచర్లకు బీఎల్ఓ విధుల నుంచి తక్షణమే మినహాయింపు కల్పించాలని మండల రెవెన్యూ అధికారిని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ, ఎన్. హంసవేణి, జి. నాగమణి, బి. సాహితి, ఎన్. కరుణ, జి. సుశీల, ఎల్. రత్నకుమారి, పి. దీప్తి, పి. లత తదితర అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో జరిగే కాంగ్రెస్ విజయోత్సవ సభను విజయవంతం చేయండి..

**•మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లురవి ఆధ్వర్యంలో చేపట్టిన రెండు బస్సు యాత్రల ముగింపు సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో ఈనెల రెండున జరిగే కాంగ్రెస్ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ఆమనగలు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు కోరారు. ఆమనగల్ పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుర్రం కేశవులు మాట్లాడుతూ గత నెల రెండున రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల విజయాలను ప్రజలకు వివరించేందుకు ఎంపీ మల్లురవి ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా అలంపూర్ లోని జోగులాంబ దేవాలయం నుంచి బస్సు యాత్ర




ప్రారంభించడం జరిగిందని చెప్పారు. అలాగే మహనీయుల చరిత్రను ప్రజలకు వివరించేందుకు మరో బస్సు యాత్ర గత నెల రెండున మైసిగండిలో ప్రారంభించడం జరిగిందని ఆయన వివరించారు. రెండు బస్సు యాత్రల ముగింపు సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో జూనియర్ కాలేజీ గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ల ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. బహిరంగ సభకు రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొంటారని ఆయన చెప్పారు. బహిరంగ సభకు కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్ కృష్ణ నాయక్. కాలే మల్లయ్య ఫరీద్. హలీం. బలరాం. శ్రీను నాయక్.మహేష్. తదితరులు పాల్గొన్నారు

## మీ సేవ ఆపరేటర్లకు వివరాల నమోదుపై శిక్షణ,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 1, 2026:**
మీసేవ ఆపరేటర్లకు సదరం/యు డి ఐ డి, జాతీయ కుటుంబం ప్రయోజనా పథకం దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించడం జరిగిందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మీ సేవ ఆపరేటర్లకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా



జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని 133 మీ సేవ ఆపరేటర్లకు యు డి ఐ డి/సదరం పోర్టల్ లో 20 రకాల దివ్యాంగత్వాలకు సంబంధించి నమోదు ప్రక్రియతో పాటు జాతీయ కుటుంబ ప్రయోజనా పథకం దరఖాస్తుల నమోదు విధానంపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వివరాల నమోదు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమ నిబంధనలు వివరించడం జరిగిందని తెలిపారు.



జాతీయ కుటుంబ ప్రయోజన పథకం విధివిధానాలు, ఆన్ లైన్ లో వివరాల నమోదుపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యు డి ఐ డి పర్యవేక్షకులు శ్రీధర్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, డిపిఎం అన్నాజీ, ఎపిఎం రాజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యానిధి పథకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ,

**•జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 1, 2026:**
2026 సంవత్సరానికి గాను అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకానికి స్ప్రింగ్ ఇంటెక్ కొరకు అర్హులైన షెడ్యూల్డ్ కులములకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విదేశీ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు 20 లక్షల రూపాయల ఉపకార వేతనం అందించుటకు నిర్ణయించడం జరిగిందని, యు ఎస్ ఏ, యు కె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్,




సౌత్ కొరియ, న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, ప్రొఫెషనల్ కోర్సులలో చదవాలనుకుంటున్న షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు స్ప్రింగ్ ఇంటెక్ కొరకు ఈ నెల 1వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు ఆన్ లైన్ లో ఙఙఙ.వశ్రీఖఅస్త్రుఋ.వజూఖం.ఎస్రస్ర.స్త్రశీఙ.అఅ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు జిల్లా వాసులై షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారై ఉండాలని, వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయలకు మించి ఉండకూడదని, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవడానికి గ్రాడ్యుయేషన్ లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, టి ఓ ఈ ఎఫ్ ఎల్ / ఐ ఈ ఎల్ టి ఎస్ / జి ఆర్ ఈ/ జి ఎం ఎ టి ఎక్కువ శాతం అర్హత కలిగి ఉండాలని, పాస్పోర్ట్, వీసా కలిగి ఉండాలని, విదేశీ విశ్వవిద్యాలయం నందు అడ్మిషన్ పొంది ఉండాలని, ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత కల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎల్లారెడ్డిపేట మండలంలో శ్రీ సాయినాథ్ విత్తనాలు ఎరువుల దుకాణంలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 01**

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో శ్రీ సాయినాథ్ విత్తనాలు ఎరువుల దుకాణంలో బుధవారం టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా దుకాణంలోని స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులు,



ఇన్వాయిసులను పరిశీలించారు. అలాగే రైతులకు విక్రయించే విత్తనాల ఎక్స్పైరీ తేదీలను తనిఖీ చేసి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు.

వ్యవసాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా ఎరువులు, విత్తనాల విక్రయాలు జరుగుతున్నాయా లేదా అనే అంశాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఈ తనిఖీల్లో ఎల్లారెడ్డిపేట మండల వ్యవసాయ అధికారి కె. రాజశేఖర్ మరియు ఎల్లారెడ్డిపేట మండల .ఎండి రజాక్ సాహితీ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాల్గొని దుకాణం రికార్డులను పరిశీలించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు

## తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయండి...

**•గిరిజన సంఘం ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరణ..**

**దామరచర్ల మండలం.జులై 1. (జనసముద్రం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర సమావేశం విజయవంతం చేయాలని మండల కేంద్రంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు,ఇట్టి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధీరావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనుల సమస్యల పరిష్కారానికి గిరిజన యువత,విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు,గత ప్రభుత్వాలు గిరిజనులను మోసం చేసినట్లు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గిరిజనులకు మోసం చేస్తుందని ఇచ్చిన హామీలు మరియు రిజర్వేషన్ తో పాటు గిరిజన హక్కుల



కోసం ఇప్పుడున్న ప్రభుత్వం స్పష్టంగా పనిచేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు,ఈనెల 5న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర సమావేశంలో గిరిజన సమస్యల పరిష్కారం కోసం గిరిజన హక్కుల కోసం పోరాటాలు నిర్వహించడానికి చర్చలు జరుగుతాయని తెలియజేస్తున్నామని ఇట్టి సమావేశానికి గిరిజనులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు కృష్ణ నాయక్,రమేష్ నాయక్,రాజా నాయక్,సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం లోడింగ్, పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 1, 2026:**
ఎం ఎల్ ఎస్ పాయింట్ గోదాము నుండి ధాన్యం లోడింగ్, పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండలం తీగల్ పహాడ్ లో గల ఎం.ఎల్.ఎస్. పాయింట్ గోదామును పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, అధికారులతో కలిసి తనిఖీ చేసి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గోదాము నుండి ధాన్యం లోడింగ్, పంపిణీ పరిక్రియను



వేగవంతం చేయాలని, వీలైనంత త్వరగా డీలర్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం తరలింపులో జాప్యం కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పర్యవేక్షించాలని స్టేజ్ 2 గుత్తేదారు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారిగా, దేశ్ పాండే శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 1, 2026: మంచిర్యాల జిల్లా**
కలెక్టరేట్ పరిపాలన అధికారిగా దేశ్ పాండే శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. పరిపాలన అధికారిగా పనిచేసిన పిన్న రాజేశ్వర్ పదవీ విరమణ పొందడంతో దేశ్ పాండే శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు.



## ఘనంగా వైద్యుల దినోత్సవం



**-లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు**

**జనసముద్రం న్యూస్ కోహెడ జులై 1 :(కోహెడ ప్రసాదరావు)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 320 జిల్లా గవర్నర్ మోర భద్రేశం పి ఎం జె ఎఫ్ ఆదేశాల మేరకు జాతీయ వైద్యుల దినోత్సవంను పురస్కరించుకొని లయన్ డాక్టర్ మహా కళ ఇంద్రసేనారెడ్డి ఎం జె ఎఫ్, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోహెడ వైద్యురాలు నిమ్రా ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు అందజేశారు.జాతీయ తపాల దినోత్సవం ను పురస్కరించుకొని కోహెడ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రాకేష్, వారి సిబ్బందిని శాలువాతో సన్మానించి వారి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు, అశ్విని క్లినిక్ లో సుమారు




20 మంది రోగులకు బీపీ,మధుమేహ పరీక్షలు చేయడం జరిగింది., ఎల్వి ప్రసాద్ కంటి టెస్టింగ్ సెంటర్లో సుమారుగా పదిమంది కి కంటి పరీక్షలు చేయించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోహెడ లొ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. 2026-27 వార్షిక లైన్ స్టిక్ సంవత్సరాన్ని పురస్కరించుకొని జూలై 1వ తేదీ నుండి ప్రారంభమైన నూతన కార్యవర్గంలో ఒకేరోజు ఎన్ని కార్యక్రమాలను నిర్వహించడం పట్ల హర్షం కనబరుస్తున్నారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ అధ్యక్షులు లయన్ కందారపు ప్రసాద్, కార్యదర్శి తూటి చంద్రారెడ్డి, కోశాధికారి జాలిగం రాజు, ఫాస్ట్ జెడ్ సీ పొన్నాల లక్ష్మణ్, దొమ్మట జగన్ రెడ్డి, జిల్లా క్యాబినెట్ సభ్యులు డాక్టర్ మహాకాళ ఇంద్రసేనారెడ్డి ,సీనియర్ సభ్యులు సింగిరెడ్డి మల్లారెడ్డి గంగం సంతోష్ రెడ్డి, దాసరి లింగమూర్తి, భీం రెడ్డి వీరారెడ్డి పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 12 మంది ప్రభుత్వ వైద్యులకు ఘన సన్మానం

**తల్లి జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ నిస్తారు**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, జులై 1;**
వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో బుధవారం "జాతీయ డాక్టర్స్ డే" వేడుకలను ఘనంగా నిర్వహించారు.
స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వాసవి క్లబ్ సభ్యులు కేక్ ను కట్ చేసి డాక్టర్లకు డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. వైద్యశాలలో పనిచేస్తున్న 12 మంది వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204ఏ వైస్ గవర్నర్ మేడం నాగేశ్వరావు, రీజియన్ చైర్మన్




ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ.. తల్లి జన్మనిస్తే.. వైద్యులు పునర్జన్మ ఇస్తారని అన్నారు. వైద్యుడు అంటే భగవంతుడు రూపం అని రోగికి జీవం పోసిన వారు దేవుడితో సమానం అన్నారు. వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషులను బ్రతికించే ఓ మహాశక్తి గా ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాచర్ల ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ కేపీ చారి మాట్లాడుతూ ప్రతి ప్రాణం విలువైనదని, ప్రతి రోగి మా కుటుంబ సభ్యులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు చుండూరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బచ్చు రాజ్ కుమార్, వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ వ్యవస్థాపక అధ్యక్షులు తిరువీధుల వెంకట నాగేశ్వరరావు, గంగిశెట్టి రాధాకృష్ణమూర్తి, ఎలక్ట్రికల్ షాప్ సాంబశివరావు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించేలా చర్యలు తీసుకోవాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 1, 2026: మంచిర్యాల**





జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించేలా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల డి.సి.పి, ఏ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి., విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో గత 6 నెలలుగా అరైవ్ - అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ సంవత్సరం ఇప్పటి వరకు మంచిర్యాల జిల్లాలో 253 రోడ్డు ప్రమాదాలు జరగగా 75 మంది మృతి చెందారని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు, ఇతర రోడ్డు భద్రత సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జూన్ నెలలో జిల్లా వ్యాప్తంగా 66 ఓవర్ లోడ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులను నిబంధనల ప్రకారం రద్దు చేయాలని, వారి వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణపై సమీక్ష నిర్వహించి డ్రగ్స్ రహిత మంచిర్యాల జిల్లా సాధనలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 22 కేసులు రిజిస్టర్ చేయడం జరిగిందని, ఇందులో 62 మందిని అరెస్టు చేసి, 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి కోర్టు ద్వారా డ్రగ్ డి అడిక్షన్ కేంద్రాలకు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంస్థలలో విద్యార్థులచే యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వారి ద్వారా ప్రతి నెలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, మాదకద్రవ్యాల నియంత్రణపై క్విజ్, డ్రాయింగ్ మొదలగు పోటీలను నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణకు రాజకీయ పార్టీలు సహకరించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 1, 2026:**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రజలకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించడం జరిగిందని, ఫారాలు పూరించిన తర్వాత బూత్ స్థాయి అధికారులు సేకరించి వాటిలోని సమాచారాన్ని బిఎల్ఓ యాప్ లో డిజిటలైజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాలను సరైన సమాచారంతో నింపడంలో రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు ప్రజలకు సహకరించి, స్పష్టమైన సమాచారాన్ని పొందుపరిచేలా కృషి చేయాలని తెలిపారు. ఏజెంట్లు క్షేత్రస్థాయిలో ఎన్యుమరేషన్ ఫారం నింపేందుకు ప్రజలకు అందుబాటులో ఉండేలా రాజకీయ పార్టీలు చొరవ తీసుకోవాలని తెలిపారు. జూలై 24 వ తేదీ వరకు గడువు ఉన్నందున ఓటరు వివరాలను నింపిన ఎన్యుమరేషన్ ఫారాలను అందించని పక్షంలో ఓటు కోల్పోయే అవకాశం ఉందని, బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత ఫారం పూరింపులో ప్రజలకు సహకరించాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించే విధంగా ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా 2002 సంవత్సరంలో ఓటు హక్కు కలిగిన వారి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తూ ప్రస్తుత సవరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 72 శాతం అనుసంధాన ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, డబుల్, షిఫ్టెడ్, డెత్ ఓటర్ల తొలగింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.

ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొరకు వాలంటీర్లకు, పంచాయతీ కార్యదర్శులకు, ఎన్సిసి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారితో కలిసి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేలా రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శంకుపర్తి భూ అక్రమాలపై జనసేన మురళి ఫిర్యాదు --
## 10 రోజుల్లో విచారణకు జాయింట్ కలెక్టర్ హామీ

**అనంతగిరి: జనసముద్రం న్యూస్ జూలై 02**







అనంతగిరి మండలం గుమ్మకోట పంచాయతీ శంకుపర్తి గ్రామంలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఉన్న భూ అక్రమాల అంశాన్ని జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్తులతో కలిసి జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసి, భూముల రిజిస్ట్రేషన్లలో జరిగినట్లు చెబుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చిట్టం మురళి మాట్లాడుతూ, శంకుపర్తి గ్రామంలో కొన్ని భూముల క్రయవిక్రయాల సందర్భంగా చనిపోయిన వ్యక్తిని సజీవంగా ఉన్నట్లు చూపిస్తూ నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు నిర్వహించారని ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక వైసీపీ మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు అండదండలు, చంద్రమోహన్ మారుతి ఆధ్వర్యంలో పాపారావు అలియాస్ బుజ్జి ప్రమేయం ఉందని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

ఈ ఫిర్యాదును స్వీకరించిన జాయింట్ కలెక్టర్ కేసును అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, 10 రోజుల్లో పూర్తిస్థాయి విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఈ విషయంపై వెంటనే అనంతగిరి తహసీల్దార్ వీరభద్ర చారికి ఆదేశాలు జారీ చేసి నివేదిక సమర్పించాలని సూచించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, గిరిజనుల భూములను కాపాడటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని, భూ అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందేనని అన్నారు. నకిలీ పత్రాలతో గిరిజనుల భూములను కబ్జా చేసే ప్రయత్నాలను జనసేన పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో శంకుపర్తి గ్రామస్తులు సుర వెంకటేష్, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు పాంగి రవీంద్ర, జనసేన మండల నాయకులు లక్ష్మణ్, బుజ్జిబాబు, చిన్న, మర్దగుడ పీసా కార్యదర్శి రవి, తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ పేషెంట్ కు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేత

**•టిడిపి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు- కొప్పాడి సత్యనారాయణ**

**నరసాపురం జూలై 1 జనసముద్రం**



నరసాపురం పట్టణంలోని స్థానిక నాలుగు వార్డులో నివసిస్తున్న బొమ్మిడి.రామచంద్రరావు గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడి డయాలసిస్ కారణమై కుటుంబ పోషణ ఆధారం లేకుండా బాధపడుతున్న కుటుంబానికి అండగా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా ద్వారా ఆయనకు 10,000/-లు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు నాయకత్వంలో పట్టణ టిడిపి బిసి సెల్ అధ్యక్షులు కొప్పాడ సత్యనారాయణ సచివాలయం సిబ్బందితో కలిసి తోటి నాయకులతో ఆయన నివాసం వద్ద లబ్ధిదారునికి పింఛను ఇవ్వడం జరిగినది. సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల పెన్నిటి ఆశాజ్యోతి అని బీసీలకు ఎప్పుడు అండగా ఉండేటటువంటి పార్టీ అని కూటమి ప్రభుత్వంలో మరెన్నో పథకాలు ఈ విధంగా లబ్ధిదారులకు మరియు ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం సహాయ సహకారాలు చేస్తూ, మమ్మల్ని ఇందులో భాగస్వామ్యం చేస్తూ ప్రజలకు దగ్గరగా ఉన్నందుకు ఆనందిస్తున్నాము. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు డైరెక్టర్ నాగ్రా. నరేష్ కుమార్, పట్టణ టీడీపీ టి. యన్. టి. యు. సి. ఉపాధ్యక్షులు తాడి. భువన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరంభమైన పెద్దమ్మ దేవాలయం ప్రతిష్ట మహోత్సవాలు

**జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 1: (కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం బుధవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా బుధవారం గణపతి, పూజ్యాహవాచనం, యోగిని, క్షేత్రపాలక, నవగ్రహ, వాస్తు మండల, సర్వతో భద్ర, అష్టదిక్పాలక దేవత ఆహ్వానము పూజలు వేదోక్తంగా నిర్వహించారు. అలాగే పెద్దమ్మ తల్లి ,పెద్దరాజు, పాపమ్మ తల్లి, సింహ వాహనం దేవతామూర్తుల శుద్ధి నిమిత్తం జలాధివాసం పూజలు నిర్వహించారు. పెద్దమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం తో గ్రామములో ముఖ్యంగా ముదిరాజ్ కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొన్నది.వైధిక నిర్వాహకులు బ్రహ్మశ్రీ డాక్టర్ రామక మోహన్ శర్మ, బ్రహ్మశ్రీ డాక్టర్ కోహెడ ప్రసాదరావు శర్మ,యాగ్నికులు బ్రహ్మశ్రీ బొందుగుల విద్యాధర శర్మ, బ్రహ్మశ్రీ తనికెళ్ళ సందీప్ శర్మ, బ్రహ్మశ్రీ తిరువాయుముడి వర్ధనాచార్యులు,అధ్యక్షులు ముదిరాజ్ సంఘం కుందేళ్ళసంపత్ రజిత, ఉపాధ్యక్షులు గూళ్ల రవి దేవేంద్ర, డైరెక్టర్లు పిట్టల రమేష్ స్వప్న, రేగుల పుణ్యవ్వ, గూళ్ళ సునీత, తరాల మహేందర్, గుడిపల్లి స్వామి, తరాల రమేష్, గూళ్ళ రాజమల్లు, గూళ్ళ యాదగిరి, తరాల సమ్మయ్య, రేగుల కనకయ్య, గుడిపల్లి వెంకటయ్య, గుడిపల్లి శ్రీనివాస్, దానబోయిన రవి, పాశం హనుమమ్మ, ఉప సర్పంచ్ ఏడల స్వర్ణ కుమార్, గందె రమేష్, భాగ్యలక్ష్మి, శిరీష, రమ తదితరులు పాల్గొన్నారు.

## వినతి పత్రం అందజేత

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జులై 1;**



జిల్లా పరిధిలో విద్యుత్ మీటర్స్ రీడింగ్ తీయు కార్మికులకు చెల్లించ వలసిన రెండు నెలలు జీతాలు బకాయిలు మరియు మార్చి నెల నుండి జూన్ నెల ల 5నెలల ఎంప్లాయిస్ ప్రొవిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్)మరియు ఎంప్లాయ్ స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ )కట్టడం లేదు అని ఈ రోజు నరసరావుపేట విద్యుత్ ఎక్సక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) సి హెచ్.రాంబోట్ల కి ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ యాసీన్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కార్మికులకు ఇవ్వవలసిన వేతన బకాయిలను వెంటనే ఇప్పించాలని ప్రతినెల ఈపీఎఫ్ ఈఎస్ఐ చెల్లించు విధముగా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో యూనియన్ గా కార్మికుల కోసం పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసరావు మాట్లాడుతూ మీటర్ రీడర్ల సమస్యలు పరిష్కారం చేయాలని యూనియన్ గా ఎన్నో మార్లు ఉద్యమాలు చేశామని దాని ఫలితంగా మీటర్ రీడర్స్ కు ఏస్క్రో ఎకౌంటు ఓపెన్ చేయించి వారి జీతాలను అకౌంట్లో ఇవ్వాలని కోరారు. కార్మికుల శ్రమ దోపిడి అరికట్టాలని కార్మికులు తీసిన రీడింగులకు రీడింగ్ ల సర్వీసులకు కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా ఎక్సక్యూటివ్ ఇంజనీర్ రాంబోట్ల గారు రెండు వారాల లోపల కార్మికులతోనూ మరియు కాంట్రాక్టులతోనూ జాయింట్ మీటింగ్ పెడతామని వారి సమస్యలను అక్కడే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు చిన్న జాన్ మరియు కార్మికులు సాయి గణేష్, షఫీ, రవీంద్ర, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామాలకు భద్రత





**--అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్**

**జనసముద్రం న్యూస్ ,కోహెడ జూలై 1 : (కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లాలో నేరాల నియంత్రణ, డ్రగ్స్ నిర్మూలన, రోడ్డు భద్రతపై పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తోందని అడిషనల్ డీసీపీ ఏ ఆర్ సుభాష్ చంద్రబోస్ స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ఆరేపల్లి గ్రామంలో "సురక్ష నేత్ర" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాలను ఆయన బుధవారం ప్రారంభించారు.

ఆరేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట్ అడిషనల్ డీసీపీ (ఎఆర్) సుభాష్ చంద్రబోస్ గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత, డ్రగ్స్,గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.

సురక్ష నేత్ర" కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రజల సహకారంతో కొత్త సీసీ కెమెరాల ఏర్పాటు కొనసాగుతోందని అడిషనల్ డీసీపీ (ఎఆర్).తెలిపారు. నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. డ్రగ్స్ లేదా గంజాయి విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు టోల్ ఫ్రీ నెంబర్ ఫోన్ చేయండి 100 తెలియజేయాలని ప్రజలకు సూచించారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని అడిషనల్ డీసీపీ (ఎఆర్). కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగం మరియు రాంగ్ రూట్ ప్రయాణాలను నివారించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో కోహెడ ఎస్ఐ అభిలాష్, ఆరేపల్లి గ్రామ సర్పంచ్ చిట్యాల బాబు రాజు ఉప సర్పంచ్ గొండ నర్సింగరావు విలేజ్ విపిఓ మోహన్ ఇతర గ్రామ సర్పంచ్లు గ్రామస్తులు వార్డ్ నెంబర్లు పాల్గొన్నారు

## ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్నాం: ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



నల్లజర్ల మండలం పోతవరం గ్రామంలో బుధవారం నిర్వహించిన 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు, అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ..."ప్రజాసేవే పరమావధిగా మా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు పారదర్శకంగా, సకాలంలో చేరేలా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారికి ప్రభుత్వం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు, పోతవరం సొసైటీ చైర్మన్ పసుమర్తి ప్రభాకర్ రావు, నల్లజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతిన సత్యనారాయణ, గోపాలపురం నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు పసుమర్తి రతీష్, జెడి, స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీరాముడిపై రాహుల్ గాంధీ ది భక్తి.. మోడీది ఓట్ల రాజకీయం

- నెహ్రూ శ్రీరాముడి ఆదర్శాలతో ప్రజలను పరిపాలించారు
- మోడీ కేవలం శ్రీ రాముడి పేరుతో రాజకీయంగా బతుకుతున్నారు



రాహుల్ గాంధీ... రాహుల్ గాంధీ కుటుంబానికి బీజేపీ మోడీకి ఉన్న తేడా ఇదేఅని ఆరోపించారు అయోధ్యలో శ్రీ రాముడి గుడిలో జరిగిన దొంగతనాన్ని చిన్న విషయం అన్న రామచంద్రరావు... ఇదే కాంగ్రెస్ పరిపాలనలో జరిగితే దేశం అంతా రాద్ధాంతం చేసే వాళ్ళు కదా మీరుఅని అలాంటి మీకు విలువలు ఎక్కడివి? కేటీఆర్ నువ్వు ఫ్రీగా ఉన్నావు... సీఎం రేవంత్ రెడ్డి మీ నాయన చేసిన అప్పులు.. మిత్తిలు కడుతూ బిజీ గా ఉన్నాడ నీ రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి..ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం, తెల్ల రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ..రైతు భరోసా ఇస్తున్నార నీ తెలిపారు సీఎం వీటిని అమలు చేశాడు.. మిగిలినవి అమలు చేయడానికి తిరుగుతున్నాడ నీ నీకు టైం ఇప్పుడు ఇవ్వలేడు... నువ్వు వర్కింగ్ ప్రెసిడెంట్గా రా... వర్కింగ్ ప్రెసిడెంట్ గా నేను ... నాతో పాటు కాంగ్రెస్ నేతలు వస్తార నీ నువ్వు సిద్ధం ఐతే చెప్పు భాగ్యలక్ష్మి అమ్మవారి గుడికి రోజు వెళ్లి దీపం పెట్టే బీజేపీ నేతలు ఎవరైనా ఉన్నారా..? మోడీ.. అమిషా.. బండి సంజయ్.. కిషన్ రెడ్డి లాంటి వాళ్లంతా ఎన్నికలకు రెండు నెలల ముందే భాగ్యలక్ష్మి గుడికి వెళ్తార నీ అన్నారు . అయోధ్య రామ మందిరం దొంగతనం జరిగింద నీ . అయోధ్య శ్రీరామ మందిరం కి వెళ్ళే భక్తులు హుండీ లో వేసిన డబ్బులు దోచుకున్నార నీ తెలిపారు . బీజేపీ నేతలు... ప్రధాని మోడీ ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు . మోడీ మాట్లాడడు... అమిత్ షా నోరు విప్పర నీ తెలిపారు . యూపీ లో సీఎం కూడా బీజేపీ నే . ఎవరూ ఏం మాట్లాడటం లేద నీ . రాహుల్ గాంధీ... ఎంపీలను పంపించార నీ బీజేపీ ప్రజల విశ్వాసం కోల్పోయింది . ఇన్నేళ్లు రాముడి పేరును రాజకీయం కోసం వాడుకున్నార నీ మండిపడ్డారు . కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది అంటే... శ్రీ రాముడి వల్లనే . దేవుడి పేరుతో అధికారం లోకి వచ్చిన బీజేపీ .. ఇప్పటి వరకు మోడీ ఎందుకు మాట్లాడడ నీ . శ్రీరాముడిని ఓటు బ్యాంక్ గానే చూస్తారా..? . మీ ప్రభుత్వం ... భద్రత మీ చేతిలో ఉంది ... ట్రస్ట్ కూడా ఏర్పాటు చేశారు . మోడీ...అమిత్ షా.. యోగి పరిధిలోనే ఉంది కదా అయోధ్య ట్రస్ట్ అని గుర్తు చేశారు . ప్రధాని మోదీ ఇప్పటికైన నోరు విప్పాల నీ మహాత్మాగాంధీ కూడా రఘుపతి రాఘవ రాజారాం అనే. నెహ్రూ హయంలో రాముడి పాలన కొనసాగింద నీ అన్నారు రామచందర్ రావు చిన్న విషయం అంటున్నావుఇది చిన్న విషయమా...?చిన్న విషయంగా కనిపిస్తుందా మీకుఅని తెలిపారు శ్రీరాముడి గుడిలో దొంగతనం చిన్నదా..? కేంద్రంలో బీజేపీ అధికారంలో లేకుంటే...రాద్ధాంతం చేస్తుండే వాళ్ళు అని పేర్కొన్నారు మీరు అధికారంలో ఉండి రాముడి గుడిలో దొంగతనం జరిగితే చిన్న విషయమా..? అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే.. బీజేపీ నానా యాగీ చేసేదిమేము మతాలను ..కులాలను కలుపుతంఅని బీజేపీ..కులాలు.. మతాల ను విడదీస్తార నీ . కనీసం ప్రధాని క్షమాపణ చెప్పాల నీ డిమాండ్ చేశారు . కేటీఆర్ ఖాళీగా ఉన్నాడు . రేవంత్ రెడ్డి సీఎం అయ్యాకా..ఉచిత బస్సు మొదలైంద నీ .ప్రతిపక్ష పార్టీ కేటీఆర్ కి ఏం పని లేద నీ విమర్శించారు .రేవంత్ బిజీ ఉన్నాడు.రేవంత్... ఖఎతీ చేసిన అప్పులు కట్టే పని... పథకాలు పైసలు జమ చేసే పనిలో ఉన్నాడ నీ . ఇందిరమ్మ ఇళ్లు...ఉచిత విద్యుత్ ఇవ్వట్లేదా..? కేటీఆర్ ఏం అన్నా... రేవంత్ సీఎం నే సీఎం కాదు అనలేడూ కేటీఆర్డబ్బులు లేని సంసారం లో డబ్బులు తేవడానికి రేవంత్ కి సరిపోతుందిమీ నాన్న చేసిన అప్పులకే మిత్తి కడుతున్నాడ నీ ధ్వజమెత్తారు . అదీ ఎందుకు చెప్పకు కేటీఆర్...రేవంత్ ను పొగడలేవ్ప్రతిపక్ష నాయకులు గా రేవంత్ ను తిడతారు=జ ఉద్యోగులను దీ=చా వాళ్ళు సంక నాకించారుపదేళ్లు =జ నీ అధోగతి చేశారు.. ఇప్పుడు మాట్లాడుతున్నారుప్రతిపక్ష పార్టీ గా కేటీఆర్ ఏదైనా మాట్లాడొచ్చు అని పేర్కొన్నారు కానీ ఆయన అడిగిన అన్నిటికి సమాధానం చెప్పాల్సిన పని లేద నీ తెలంగాణ లో ఎతీం.. కాంగ్రెస్ మధ్యనే పోటీబీజేపీ పోటీలో ఉండద నీ జోస్యం చెప్పా రు అది మోడీ కి కూడా తెలుస నీ దీయజూ నాయకుల్లో రోజూ భాగ్యలక్ష్మి అమ్మవారి గుడికి వెళ్ళి కొబ్బరి కాయ కొడతారా..?బండి సంజయ్..కిషన్ రెడ్డి...ఎన్నికల సమయంలోనే భాగ్యలక్ష్మి గుడికి వెళ్తారురోజు అమ్మవారి గుడికి పోయే ఒక్కడి పేరు చెప్పండ నీ అన్నారు

# బిజెపి జాతీయ అధ్యక్షుడు శ్రీ నితిన్ నబిన్ గారి పర్యటనతో తెలంగాణలో కాంగ్రెస్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

- కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని, 'ఆర్ఆర్ ట్యాక్స్'ను ఎండగట్టడంతో భయపడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్తో మాట్లాడుతున్నారు.
- దమ్ముంటే కేంద్రంలో మోదీ గారి అభివృద్ధిపై, రాష్ట్రంలో కాంగ్రెస్ వైఫల్యాలపై సెక్రటేరియట్ దగ్గర బహిరంగ చర్చకు రావాలి.
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు సవాల్.

బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ గారి మూడు రోజుల రాష్ట్ర పర్యటన విజయవంతం కావడం చూసి అధికార కాంగ్రెస్ పార్టీలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిలో భయాందోళన మొదలైందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పేర్కొన్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుల పర్యటనకు తెలంగాణ ప్రజల నుండి, పార్టీ శ్రేణుల నుండి లభించిన అపూర్వ స్వాగతం, ఆశీర్వాదాలు చూసి ముఖ్యమంత్రి గారి ఫ్యూజులు ఎగిరిపోయాయని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని సైతం ఎన్నికల వ్యూహంతో ఓడించిన ఘనత కలిగిన నితిన్ నబిన్ గారిపై రేవంత్ రెడ్డి అహంకారంతో, రాజకీయ దురహంకారంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మమతా బెనర్జీ బలహీనమైన ముఖ్యమంత్రి కాబట్టే ఓడిపోయిందని, తనను ఓడించడం ఎవరితరం కాదంటూ రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు ఆయనలోని అభద్రతాభావాన్ని, భయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు. నితిన్ నబిన్ గారు పిలుపునిచ్చిన 'కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ' నినాదానికి రాష్ట్ర ప్రజలు ఇప్పటికే సిద్ధమయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని, 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లను బిజెపి ఎండగట్టడంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏం మాట్లాడాలో పాలుపోవడం లేదని విమర్శించారు.

గడిచిన కాలంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఏం చేసింది, అలాగే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు ఎంత మోసం చేసింది అనే అంశాలపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని రాంచందర్ రావు స్పష్టం చేశారు. దమ్ముంటే సచివాలయం (సెక్రటేరియట్) గేటు ముందు రెండు కుర్చీలు వేసుకుని డెవలప్మెంట్పై చర్చిద్దామని, వాన పడితే గొడుగులు కూడా తామే తెస్తామని సవాల్ విసిరారు. బిజెపి నిర్వహించిన సంస్థాగత సమావేశాలకు వచ్చిన అపూర్వ స్పందనను చూసి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని మండిపడ్డారు. హైదరాబాద్లో 10,000 బూత్లకు గాను 10,000 మంది బూత్ ప్రెసిడెంట్లు, వరంగల్లో 5,000 మంది, పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవానికి 3,000 మంది జిల్లా కార్యకర్తలు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్కు ఆశించిన దానికంటే ఎక్కువగా 450 మంది ప్రతినిధులు హాజరయ్యారని వివరించారు. ఇవి కేవలం పార్టీ అంతర్గత సంస్థాగత సమావేశాలేనని, వీటికే రేవంత్ రెడ్డి గారి ఫ్యూజులు ఎగిరిపోతే.. ఇక రేపు రాబోయే రోజుల్లో ప్రధాని నరేంద్ర మోదీ గారి బహిరంగ సభలు చూస్తే కాంగ్రెస్ నాయకులు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు కళ్లుండి కూడా బిజెపి సభల సక్సెస్ను చూడలేకపోతున్నారని, కావాలంటే ఆయా మీటింగ్ల యూట్యూబ్ లింకులు రేవంత్ రెడ్డి గారికి పంపుతామని, ప్రశాంతంగా పడుకుని చూసి వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు. ఆధారాలు లేని వాపోహాలు పక్కనపెట్టి, చేతనైతే అభివృద్ధిపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

# అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యం

- ట్రాఫిక్ తదితర సమస్యలపై చెక్ పెట్టే సాంకేతికత
- సిఎం రేవంత్తో భేటీ అయినా మేఘా కృష్ణారెడ్డి
- అన్లాగ్ సిఇవో అలెక్స్ కిప్మాన్



హైదరాబాద్,జూలై1: ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్మాన్, మెగా ఇంజనీరింగ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఎండీ పి. కృష్ణారెడ్డి ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్లో సమావేశమయ్యారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈఓ, హైదరాబాద్ మెట్రోరైల్ అదనపు ఎండీ బి. అజిత్ రెడ్డి పాల్గొన్నారు.అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఈ సందర్భంగా చర్చించారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో భవిష్యత్తరాలకు అవసరమైన మేధోపరమైన మౌలిక సదుపాయాలు, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలపై తమ ఆలోచనలను సమావేశంలో వివరించారు. హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. నగరంలో ఎదురయ్యే సమస్యలకు సత్వర పరిష్కారానికి దోహదపడే సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై వారు సమావేశంలో వివరించారు. గరంలో అత్యాధునిక ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్స్ వినియోగం వల్ల ప్రయోజనాలను తెలిపారు.సెన్సర్లు, రోబోటిక్స్ వంటి ఫిజికల్ ఇంటెలిజెన్స్ వినియోగం ద్వారా సురక్షితమైన, సమర్థవంతమైన, వేగంగా స్పందించే పట్టణ రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ఎలా తోడ్పుతుందన్న అంశాలను వివరించారు. ట్రాఫిక్ రద్దీని గుర్తించి తదనుగుణంగా సిగ్నళ్ల వ్యవస్థ, నీటి లీకేజీలను ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు మార్గం సుగమం చేయడం వంటి కాగ్నిటివ్ సిటీస్ రూపకల్పనకు ఉన్న విస్తృత అవకాశాలను సమావేశంలో సమావేశంలో వివరించారు. వేగంగా పెరుగుతున్న పట్టణాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, ప్రభుత్వాల కార్యనిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడం, పౌరులకు అందించే సేవలను మరింత మెరుగుపరచడం, అలాగే డేటా ఆధారిత మౌలిక సదుపాయాల ప్రణాళికకు ఎలా దోహదపడతాయో ఇరు సంస్థలు వివరించాయి. సందర్భంగా ముఖ్యమంత్రి ఇటు సంస్థలకు పలు సూచనలు చేశారు.హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా సిగ్నల్స్ పనిచేసే విధానాన్ని తీసుకురావాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేలా ఎఐ కి అనుసంధానించాలని సీఎం సూచించారు. మావేశం అనంతరం ముఖ్యమంత్రి గారి సమక్షంలో అనలాగ్, ఎంఈఐఎల్ సంయుక్త భాగస్వామ్యంతో అవగాహన ఒప్పందం కుదిరింది. పరస్పరం సాంకేతిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం, ఆవిష్కరణల ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ ఒప్పందం కీలకంగా మారుతుంది.

# రేవంత్ రెడ్డికి రైతులు బుద్ధి చెప్పడం ఖాయం

**బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



నిజామాబాద్,జూలై1: రైతులను అడుగడుగునా ద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు ఆశీర్వాద సభ అంటూ నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ను తిట్టడమే లక్ష్యంగా తన ప్రసంగాన్ని కొనసాగించారని ఆరోపించారు. ప్రజాధనంతో సభలు ఏర్పాటు చేసి ఆశీర్వాద సభను శాపనార్థాల సభగా మార్చారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నాడని రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. మోసంచేసే పార్టీని ఏ విధంగా రైతులు ఆశీర్వాదిస్తారని పేర్కొన్నారు. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న రేవంత్ రెడ్డి మూడు నెలల్లో ఎంపీ ఎలక్షన్లో నిలబడటం సిగ్గుచేటన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మూడు లక్షల పెళ్లిళ్లు అయ్యాయని గుర్తు చేశారు. లబ్దిదారులకు వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు.

## చింతలపూడిలో గంజాయి తరలిస్తూ ఇద్దరు అరెస్ట్: 3 కేజీల గంజాయి, బైక్ స్వాధీనం

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై01**



చింతలపూడి, ఏలూరు జిల్లా: ఏలూరు జిల్లా చింతలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో (ఈరోజు) పోలీసులు నిర్వహించిన సాధారణ వాహనాల తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. బైక్పై అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**లిపోలీసుల కథనం ప్రకారం:**

చింతలపూడి నుండి ఫాతిమాపురమ్ వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద చింతలపూడి పోలీసులు సాధారణ వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో జంగారెడ్డిగూడెం వైపు నుండి మోటార్ సైకిల్పై వస్తున్న ఇద్దరు వ్యక్తుల కదలికలపై అనుమానం రావడంతో పోలీసులు వారిని ఆపి తనిఖీ చేశారు.

వారి వద్ద ఉన్న సంచులను పరిశీలించగా, సుమారు 3 కేజీల బరువుగల గంజాయిలి లభ్యమైంది. దీంతో పోలీసులు గంజాయిని, వారు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్ను సీజ్ చేశారు. నిందితులపై నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి, వారిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

ముద్దాయిల వివరాలు:

ముద్దాయి 1 (ఆ1): వీపు వెంకటేష్ (33), తండ్రి: సింహాద్రి, కులం: కోయ, నివాసం: జంగారెడ్డిగూడెం.

ముద్దాయి 2 (ఆ2): అనిమెల్లి కిషోర్ (48), తండ్రి: రామారావు, కులం: మాదిగ (రాజ), నివాసం: జంగారెడ్డిగూడెం.

మండలంలో ఇటువంటి అక్రమ రవాణా మరియు మత్తుపదార్థాల విక్రయాలపై కఠిన చర్యలు ఉంటాయని, నిరంతరం నిఘా కొనసాగుతుందని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరుపేద విద్యార్థులకు సీనియర్ పాత్రికా విలేకర్ వెంకట్రావు చేతుల మీదుగా పుస్తకాల పంపిణీ.

**మైలవరం, జూలై 1: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**





ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. సోమవారం నాడు ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మొర్సుమిల్లి ఎంపీ యూపీ పాఠశాలలో ప్రారంభించిన ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఏపీయూడబ్ల్యూజే నేతలు బుధవారం నాడు మైలవరం పట్టణంలోని సూరిబాబు పేట ఎంపీపీ స్కూల్లో 50 మంది విద్యార్థులకు, అదేవిధంగా మైలవరం మండలం చంద్రగూడెం శివారు సబ్జపాడు ఎంపీపీ స్కూల్లో పదిమంది విద్యార్థులకు పుస్తకాల పంపిణీని కొనసాగించారు. బుధవారం పంపిణీ చేసిన ఈ రెండు పాఠశాలలలో సుమారు 60 మంది చిన్నారులకు నోట్ బుక్స్ తో పాటు పలకలు, పెన్నులు పెన్సిళ్లు, స్కేల్స్ తదితర విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎల్ బాలు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యు వెంకట్రావు ముఖ్య అతిథులుగా హాజరై పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో విద్యాదానం గొప్ప వరమని దీనిని దృష్టిలో ఉంచుకొని నిరుపేద విద్యార్థులకు స్టేషనరీ, పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నేతలకు, జర్నలిస్టు మిత్రులకు ఎంఈఓ బాలు తో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులు కుంభ వజ్రం, ఎండి అక్బర్, అక్బర్ అహ్మద్, జె ప్రకాష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జులై 1;**



మాచర్ల పట్టణంలో మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భాగం హనుమంతరావు సచివాలయ సిబ్బంది మరియు వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మొగల్తూరులో కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభ సూపర్ సక్సెస్ ..జోగి పండు

**మొగల్తూరు, జూలై 1 జనసముద్రం**



మొగల్తూరు గాంధీ బొమ్మ సెంటర్ లో నిర్వహించిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ బహిరంగ సభ ఘన విజయాన్ని సాధించిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జోగి పండు తెలిపారు. భారీ సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయడం ఆనందదాయకమని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, అదే విజయోత్సవ సభకు వచ్చిన అపూర్వ స్పందన ద్వారా స్పష్టమైందన్నారు.

సభ విజయవంతానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు జోగి పండు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో గద్దుకలాం నడిచిందని జగన్ ప్రభుత్వం లో రాష్ట్రం అభివృద్ధి పై దృష్టి సారించకుండా గంజాయి, గొడ్డలి, గుండాయుజం అనే సిదాంతం తో ముందుకు వెళ్లి అభివృద్ధిని అటక ఎక్కించిందని అన్నారు.

రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం లో అమరావతి లో 50 వేలు కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టనునట్లు జోగి పండు తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 1:
పెన్న పేరూరు పంచాయతీలో బుధవారం పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల పేదలకు పింఛన్లు పంపిణీ చేస్తూ వారికి ఆర్థిక భరోసాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కల్పిస్తున్నారు అన్నారు. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడింది అన్నారు.
ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## కొయ్యూరు మండలం గదబపాలెంలో సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ

జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది జూలై 1
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం, చిట్టింపాడు పంచాయతీ పరిధిలోని గదబపాలెం గ్రామంలో ఈ రోజు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రతా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ₹4,000 పెన్షన్‌ను ఎం. వి. ఎస్. ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.




ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నాను. అలాగే కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు పారదర్శకంగా, సమయానికి అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలియజేశాను.
ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం ప్రతి పార్టీ నాయకుడి బాధ్యత అని పేర్కొన్నాను. ప్రజల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి అనే ద్వంద్వ లక్ష్యాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించాను.

## చింతలపూడి మండలం దాడులు
## 50 లీటర్ల పులిసిన బెల్లపు ఊట ధ్వంసం



జనసముద్ర చింతలపూడి, జులై01
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, ఏలూరు శ్రీమతి బి. శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), ఏలూరు కె.వి.ఎన్. ప్రభు కుమార్ మరియు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, ఏలూరు జిల్లా ఏ. ఆవులయ్య ఆదేశాల ప్రకారం చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది చింతలపూడి మండలం పంతంగులగూడెం గ్రామంలో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా బాణావతు లక్ష్మి @ అమ్మ అను మహిళకు సంబంధించిన నాటు సారాయి తయారీకి పనికివచ్చు 50 లీటర్ల పులిసిన బెల్లపు ఊట ధ్వంసం చేసి ఆ మహిళపై పరారీ కేసు నమోదు చేయడమైనది!
అలాగే చింతలపూడి మండలంలో గల పలు మద్యం దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సురక్ష యాప్ ద్వారామద్యంఅమ్మకాలుజరపాలని నౌకరనామాదారులకు తగు సూచనలు జారీ చేయడమైనది!
ఈ కార్యక్రమాలలో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ. అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి.ఐ. పి. అశోక్ తెలిపారు!

## బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల బీమా చెక్కుల పంపిణీ

జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది జూలై 1
అల్లూరి జిల్లా కొయ్యూరులోని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం (ఫైనాన్షియల్ లిటరసీ సెంటర్) ఆధ్వర్యంలో ఐదు బాధిత కుటుంబాలకు మొత్తం రూ.10 లక్షల విలువైన పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన బీమా చెక్కులను అందజేశారు. కొయ్యూరు, రాజవొమ్మంగి, వై.రామవరం మండలాల్లో ఆర్బీఐ ఆధ్వర్యంలోని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థలో కౌన్సిలర్లుగా పనిచేస్తున్న అర్జున్ రెడ్డి, శోభన్ బాబు, దేవీలాల్ ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషించారు.కొయ్యూరు మండలంలోని మంప, చింతవానిపాలెం, దొడ్డవరం, కొత్తపల్లి, బాలరేవులు గ్రామాలకు చెందిన ఐదు కుటుంబాల సభ్యులు అనారోగ్యంతో మృతిచెందిన నేపథ్యంలో బాధితులు ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ఆశ్రయించారు. కౌన్సిలర్లు ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు కొయ్యూరు శాఖ మేనేజర్ జి. గణేష్ దృష్టికి తీసుకెళ్లగా, మృతులు పీఎం జీవన్ జ్యోతి బీమా యోజనలో సభ్యులుగా నమోదై ఉన్నట్లు గుర్తించారు.
దీంతో ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షల బీమా చెక్కులను బ్యాంకు మేనేజర్ జి. గణేష్, కౌన్సిలర్లు అర్జున్ రెడ్డి, శోభన్ బాబు, దేవీలాల్ సంయుక్తంగా అందజేశారు.
**ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ,**




ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ద్వారా బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, సామాజిక భద్రతా పథకాలు, ఆన్‌లైన్ మోసాల నివారణ, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, ఆర్బీఐ ఇంటిగ్రేటెడ్ ఒంబుడ్స్‌మన్, క్లెయిమ్ చేయని డిపాజిట్లపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఎస్టీ సంస్థ డైరెక్టర్ వి. ఆంజనేయులు, ప్రాజెక్టు మేనేజర్ వి. అశోక్ కుమార్, స్టేట్ కోఆర్డినేటర్ హరిబాబు, జిల్లా కోఆర్డినేటర్ బాలకృష్ణలకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో చింతపల్లి యూనియన్ బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ మండిబి మహేష్ పాల్గొన్నారు.

## బాధ్యతగా ఒకటో తేదీనే పింఛన్లు :
### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



జనసముద్రంన్యూస్, రెంటచింతల, పల్నాడు జిల్లా, జూలై 1;
కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఎంతో బాధ్యతగా ఒకటో తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేస్తోందని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. బుధవారం మండల కేంద్రంలోని రైలుపేట నందు అర్హులైన లబ్ధిదారులకు అందజేసే సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వృద్ధులను, వికలాంగులను ఆత్మీయంగా పలుకరిస్తూ.., వార్డులో ఉన్న అర్హులకు పింఛన్ నగదును అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మిమ్మల్ని కలిసి, ఈ నగదు అందజేయమని ఆదేశిస్తే.., తాను వచ్చానని లబ్ధిదారులకు వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అబ్బిరెడ్డి, టీడీపీ నాయకులు సుమంత్ రెడ్డి, గోగుల వెంకట్రామిరెడ్డి, రాజారెడ్డి, రామకృష్ణ, సిద్దయ్య, రాజ్ కుమార్,దండే శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడిలో విచ్చలవిడిగా సాగుతున్న మట్టి మాఫియా

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై01
చింతలపూడి మండలంలో నాగిరెడ్డిగూడెం వర్ల గూడెం పంచాయతీ పరిధిలోని చెరువులు ఎత్తిపోతల కాలవ నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే భారీ స్థాయిలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలులి స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.
రోజూ ట్రాక్టర్లు, ద్వారా మట్టిని తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
జిల్లా కలెక్టర్ అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఎత్తిపోతల కాలవ జరుగుతున్న ఈ వ్యవహారంపై అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.
స్థానికుల కథనం ప్రకారం, మట్టి తవ్వకాలు బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ రెవెన్యూ,



మైనింగ్ శాఖ అధికారులు ఎలాంటి తనిఖీలు నిర్వహించడం లేదని ఆరోపిస్తున్నారు . అక్రమంగా తరలిస్తున్న మట్టి వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడమే కాకుండా పర్యావరణ సమతుల్యత కూడాదెబ్బతింటుందనిఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
"అనుమతులు లేకుండా మట్టి తరలింపు జరుగుతుంటే అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు..? అక్రమార్కులకు ఎవరి అండ ఉంది..? కలెక్టర్ ఆదేశాలు క్షేత్రస్థాయిలో



అమలవుతున్నాయా లేదా..?" అనే ప్రశ్నలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వర్ల గూడెం పంచాయతీ చెరువులో కాలవ లో జరుగుతున్న మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మీ ఇంటి బిడ్డగా కష్టాల్లో సహాయంగా ఉంటా: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- గుడివాడ 6వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ...ఇంటింటికీ వెళ్లి అందజేసిన ఎమ్మెల్యే రాము**
**- 'బాగున్నారా' అంటూ ఆత్మీయ పలకరింపు...**
**లబ్ధిదారుల ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే**
**- సీఎం చంద్రబాబు కష్టాన్ని గుర్తించండి... ప్రజలందరూ మద్దతుగా నిలవాలి**

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.01.
మీ ఇంటి బిడ్డగా అందుబాటులో ఉంటూ, కష్టాల్లో సహాయంగా ఉంటానని ప్రజానీకానికి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హామీ ఇచ్చారు.
గుడివాడ పట్టణంలోని 6వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్ నగదును అందజేశారు.
ఈ సందర్భంగా ప్రతి లబ్ధిదారుడిని 'నమస్తే, బాగున్నారా' అంటూ ఆత్మీయంగా పలకరిస్తూ



ఎమ్మెల్యే రాము పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యేకు ఆశీస్సులు అందించారు. పలుచోట్ల ఎమ్మెల్యే సరదా మాటలతో లబ్ధిదారులు, కూటమి నేతల్లో నవ్వులు పూయించారు.
పర్యటనలో భాగంగా పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ...**
ఎన్టీఆర్ భరోసా పింఛన్ అంటే పేదలకు నెలవారీ భరోసా అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.4 వేల పింఛన్‌ను ఇంటికే అందిస్తున్నామని ఉద్ఘాటించారు. ప్రతి పైసా అవినీతి లేకుండా లబ్ధిదారుడి చేతికి చేరడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు
రాష్ట్ర అభివృద్ధి కోసం, పేదల సంక్షేమం కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రజలంతా అండగా నిలవాలనీ విజ్ఞప్తి చేశారు.
కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పంద్రాజు సాంబశివరావు, నాయకులు గోర్జీ సత్యనారాయణ, చేకూరు జగన్మోహనరావు, సయ్యద్ జబీన్, దేవరపల్లి కోటి, ఏడుకొండలు, షణ్ముఖ రెడ్డి, 6వ వార్డు నాయకులు విష్ణుమూర్తుల ద్వారక, పిచ్చేటి రాజేశ్వరరావు, విశ్వనాథ్ నాగేశ్వరరావు, పల్లారావు, విష్ణు ప్రసాద్, నీలవేణి, నారాయణ, బుల్లయ్య, గీత, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మావిగన్ పార్టీ, బంగాళాఖాతం లో కలిసిపోవడం ఖాయం
### -కొమరా వెంకట నరసయ్య...

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 1:
మావిగన్ మా పార్టీ విధానం అంటూ గొడ్డలి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం చేసిన ప్రకటనతో , ఆ పార్టీ కచ్చితంగా బంగాళాఖాతంలో కలిసిపోవడం ఖాయమని రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాజంపేట నియోజవర్గం సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య జోస్యం చెప్పారు..2029 లో జరిగే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ తన మేనిఫెస్టోలో మూడు రాజధానులు తో కూడిన మావిగన్ ( మచిలీపట్నం విజయవాడ గుంటూరు) తమ పార్టీ విధానం అంటూ ప్రజల్లో కి వెళుతుంది, మా విధానాన్ని నచ్చిన వారు మావిగన్ కు ఓట్లేస్తారని, అమరావతి కోరిన వారు టిడిపికి వేస్తారని బుధవారం జగన్ రెడ్డి స్పష్టం చేయడం అతని అనుభవ రాహిత్యానికి పరాకాష్ట అని వెంకట నరసయ్య దుయ్యపట్టారు. జగన్ రెడ్డి ప్రకటన పట్ల ప్రజల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ముఖాలలో హేళన నవ్వుల తో కూడిన వ్యంగ్యాస్త్రాలు సర్వత్ర వినిపిస్తున్నాయని రాజంపేట నియోజవర్గం ఒంటిమిట్ట మండలం టిడిపి సీనియర్ నాయకులు అన్నారు. బుధవారం ఒంటిమిట్టలో ఏర్పాటుచేసిన




విలేకరుల సమావేశంలో జగన్ రెడ్డి వ్యవహార శైలిపై వారు విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి ప్రభుత్వం 2019 నుంచి 24 వరకు రాష్ట్ర ప్రజలకు వరగపెట్టిందేమి లేదన్నారు. అమరావతి కేంద్రంగా నేడు సుమారు 50 వేల 99 9 కోట్ల రూపాయల పెట్టుబడులతో రాజధాని పనులు శరవేగంగా సాగుతున్నాయని దీన్ని అడ్డుకునేందుకు జగన్ రెడ్డి అండ్ గొడ్డలి పార్టీ బ్యాచ్ అనేక తప్పుడు పన్నాగాలు పన్నుతున్నాయని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే ఈ రాష్ట్రంలో 23 లక్షల కోట్ల రూపాయల నూతన పెట్టుబడులు వెల్లువలా రాష్ట్రానికి వచ్చాయని సుమారు 21 లక్షల మందికి నూతన ఉపాధి కలిగిందని ఇది ఓర్వలేని గొడ్డలిపార్టీ రాష్ట్రంలో పది రోజులకు ఒక తప్పుడు ఆందోళన తో ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తుందని వారు అన్నారు. పార్లమెంట్లో చట్టం చేసిన అమరావతి రాజధానిని మార్చాలని జగన్ రెడ్డి చేస్తున్న ఆందోళన ను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు చీదరించుకుంటున్నారని ఇకనైనా గొడ్డలి పార్టీ బుద్ధి తెచ్చుకొని తమ విధానాన్ని మార్చుకోవాలని లేకుంటే ఆ పార్టీ బంగాళాఖాతంలో కలవడం ఖాయమని వారు హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని గొడ్డలిపార్టీ నాయకులు రాష్ట్రంలో ఏ సమస్య కనిపించకపోవడంతో దిక్కు తెలియని పరిస్థితులలో జగన్ రెడ్డి మావిగన్ ను తన నెత్తికెత్తించుకొని ప్రజల నెత్తిన బలవంతంగా రుద్దాలని ప్రయత్నిస్తున్నారని ఇకనైనా తమ దుష్ట ఆలోచనను మానుకోవాలని వారు హితవు పలికారు. విలేకర్ల సమావేశంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య మండల టిడిపి మాజీ అధ్యక్షుడు పామూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం మెయిన్ సెంటర్‌లో
## మాజీ ప్రధానుల విగ్రహాల పునఃప్రతిష్ఠకు ఏర్పాట్లు

**- ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును కలిసిన కాంగ్రెస్ నాయకులు ధనేకుల మురళీమోహనరావు, వెలిసెల సుబ్రహ్మణ్యం**
**- గన్నవరం మెయిన్ సెంటర్‌కు మరింత శోభ తీసుకురానున్న మాజీ ప్రధానుల విగ్రహాలు**

గన్నవరం జన సముద్రం న్యూస్
గన్నవరం ప్రధాన కూడలి అభివృద్ధి, సుందరీకరణ పనుల సందర్భంగా తొలగించిన భారత మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాల పునఃప్రతిష్ఠకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు తెలిపారు. ఈ అంశంపై ఏఐసీసీ సభ్యులు ధనేకుల మురళీమోహనరావు, పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వెలిసెల సుబ్రహ్మణ్యం బుధవారం విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో యార్లగడ్డ వెంకట్రావును మర్యాదపూర్వకంగా కలిసి



చర్చించారు. ఈ సందర్భంగా విగ్రహాల ప్రతిష్ఠ కోసం ఎమ్మెల్యే యార్లగడ్డ సొంత నిధులతో ఏర్పాటు చేసిన దిమ్మ వద్ద మాజీ ప్రధానుల విగ్రహాలు ప్రతిష్టించేందుకు సిద్ధం చేశామని వారు ఎమ్మెల్యేకు వివరించారు. గతంలో గన్నవరం మెయిన్ సెంటర్ అభివృద్ధి, రోడ్డు సుందరీకరణ పనుల నేపథ్యంలో తొలగించిన ఈ విగ్రహాలను కూడా సొంత నిధులతో తిరిగి ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులే స్వయంగా ఈ బాధ్యతను తీసుకుని విగ్రహాలను ఏర్పాటు చేయాలని



నిర్ణయించుకున్నట్లు తెలిపారు.
విగ్రహాల పునఃప్రతిష్ఠ, ఆవిష్కరణ కార్యక్రమాన్ని త్వరలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సహకారం అందించాలని కోరినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విగ్రహాల పునఃప్రతిష్ఠకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాల ఆవిష్కరణతో గన్నవరం మెయిన్ సెంటర్‌కు మరింత శోభ చేకూరుతుందని వారు పేర్కొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

# బైపాస్ రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి..!

## - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, రెంటచింతల, జూలై 1;**

మండల కేంద్రంలో చేపట్టిన ఆర్ అండ్ బీ బైపాస్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. బుధవారం స్థానిక లూథరన్ చర్చి ముందు జరుగుతున్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో కలియతిరిగి అధికారులకు, గుత్తేదారు ప్రతినిధులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అబ్బిరెడ్డి, నాయకులు సుమంత్ రెడ్డి, గోగుల వెంకట్రామిరెడ్డి, రాజారెడ్డి, రామకృష్ణ, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 129వ జయంతి వేడుకలకు ఆహ్వానం

**జనసముద్రం న్యూస్,డబాగార్డెన్స్,విశాఖపట్నం,జూలై2**

మన్యం వీరుడు, గిరిజనుల హక్కుల కోసం బ్రిటిష్ పాలనను ధైర్యంగా ఎదిరించిన, ప్రథమ భారత స్వాతంత్ర్యపోరాటం పూరించిన విప్లవ యోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 129వ జయంతి వేడుకలు గురజాడ సాంస్కృతిక వేదిక, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 2026 జూలై 4వ తేదీ (శనివారం) మధ్యాహ్నం 3.00 గంటలకు డాబా గార్డెన్స్, విశాఖపట్నంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించబడనున్నాయి. అని సంస్థ కార్యదర్శి దండు నాగేశ్వరరావు చెప్పారు,

ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు ఆశయాలు, త్యాగం, దేశభక్తి, గిరిజనుల స్వేచ్ఛా పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించే పాటలు, నృత్యాలు, గ్రూప్ డాన్సులు, కోలాటం, స్కిట్లు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శింపబడతాయి అని సంస్థ అధ్యక్షులు పి వి రమణ చెప్పారు,

అనంతరం జరిగే సభలో కళారూపాలు ప్రదర్శించిన ప్రతి




పాల్గొనేవారికి మెడల్స్, అలాగే పాల్గొన్న బృందాలకు జ్ఞాపికలు (మెమెంటోలు) అందజేయబడతాయి.

ఈ జయంతి వేడుకలకు ప్రజలు, కళాకారులు, విద్యార్థులు, యువత, సామాజిక సంస్థల ప్రతినిధులు, అల్లూరి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. అని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు,

అందరూ ఆహ్వానితులే.

దండు నాగేశ్వరరావు కార్యదర్శి,
పి. వి. రమణ అధ్యక్షుడు,
ఆర్. ఎస్. ఆర్. మూర్తి కోశాధికారి,

# పాలువాయిలో పర్యటించిన ఎమ్మెల్యే జూలకంటి..!

## టీడీపీ సీనియర్ నాయకులు కోటిరెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే జూలకంటి




**జనసముద్రంన్యూస్, రెంటచింతల మండలం, జూలై 1;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండల పరిధిలోని పాలువాయి గ్రామంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం పర్యటించారు. ముందుగా అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ సీనియర్ కార్యకర్త శ్యామల కోటిరెడ్డిని పరామర్శించి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పార్టీ కార్యకర్త నేనావత్ మంగ్లా నాయక్ గుండెపోటుతో మరణించగా.., ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెంట టీడీపీ పార్టీ నాయకులు శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, మందలపు హనిమిరెడ్డి, అల్లం బ్రహ్మారెడ్డి, జొన్నలగడ్డ మరియ దాసు, కోటేశ్వరరావు, గన్నవరపు శ్రీనివాసరెడ్డి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న కటికల బాలకృష్ణ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూలై 1;**

మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు కారంపూడి లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, సచివాలయం సిబ్బంది, అర్హులైన పింఛన్దారులు తదితరులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ..**

ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్న చాలా మంది వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నిజమైన అండగా నిలుస్తోంది. ప్రతి నెలా అందే ఈ పెన్షన్ వల్ల వారు తమ అవసరాలను స్వయంగా తీర్చుకునే స్థితికి చేరుకున్నారు.




ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదుడ వారి జీవితానికి గౌరవం, భరోసా, స్వాభిమానం అందించే గొప్ప పథకం అని ఆయన అన్నారు.

# ఘనంగా సువర్ణరాజు జన్మదిన వేడుకలు: పార్టీ శ్రేణుల సందడి.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జులై 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని ద్వారకాతిరుమల, గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన జనసేన నాయకులు, కార్యకర్తలతో ద్వారకాతిరుమల సందడిగా మారింది.ముందుగా సువర్ణరాజు, పార్టీ శ్రేణులతో కలిసి ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ద్వారకాతిరుమల మెయిన్ రోడ్డులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు వంగవీటి మోహనరంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.స్థానిక టీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆయన నాలుగు మండలాల నాయకులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు సువర్ణరాజును శాలువాతో సత్కరించి, పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం జంగారెడ్డిగూడెంలో ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబును కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ...పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ వేడుకలను క్రమశిక్షణతో, ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాట్నం గణేష్ దేవరపల్లి, బాపిరాజు నల్లజర్ల మండల అధ్యక్షులు, చిలుకూరి ఫణి ద్వారకాతిరుమల మండల ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు తరగళ్ళ శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్లు అక్కిశెట్టి సాయి సుధాకర్, అద్దంకి శేఖర్, సొసైటీ డైరెక్టర్లు మహంకాళి, గుడిసె శివకృష్ణ, వీర మహిళ అరుణ కుమారి, పార్టీ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఇఓ జాలప్ప సేవలు చిరస్మరణీయం.


**- ప్రముఖులు, రాజకీయ నాయకులు ప్రశంసలు.**
**- ఒకే కార్యాలయంలో 39 ఏళ్లు సీఈఓగా సేవలందించడం గొప్ప విశేషం.**
**- బండమీదపల్లి సహకార సంఘం ,కార్యదర్శి, కె. జాలప్ప పదవీ విరమణ.**
**-సతీసమేతంగా ఘన సన్మానం చేసిన వైసీపీ, టీడీపీ, సీపీఐ నాయకులు.**
**-39 ఏళ్లు పాటు త్రికరణశుద్ధితో కూడిన సేవలకు నీరాజనం.**

**కుందుర్పి, జులై, 1, జనసముద్రం న్యూస్:**

స్థానిక బండమిదపల్లి సహకారం సంఘం కార్యాలయంలో సిఇఓగా విధి నిర్వహణలో 39ఏళు ృఫాటు రైతులుకు చేరవేసిన సేవలు మరువలేనివిని ప్రముఖులు రాజకీయ నాయకులు ప్రశంసలు కురిపించారు.

.మండల కేంద్రమైన కుందుర్పిలో బండమీదపల్లి సహకార సంఘం కార్యదర్శి, సీఈఓ కె. జాలప్ప మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈసందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ.

39 ఏళ్ల రికార్డ్ సర్వీస్: మాములుగా ఐదు ఏళ్ళు మాత్రమే ఏ గ్రామంలోఅయిన విధినిర్వహణ, తిరిగి బదలీ కావాలి న్నారు. ఒకే కార్యాలయంలో సీఈఓగా 39 ఏళ్లు పనిచేయడం విశేషం. తన



సుదీర్ఘ సర్వీసులో జాలప్ప ఎంతో మంది రైతులకు, సభ్యులకు నిస్వార్థ సేవలందించారు. ఆయనకు ఘన సన్మానం:ఈ సందర్భంగా వైసీపీ, టిడిపి, సిపిఐ, నాయకులు జాలప్ప దంపతులకు పూలమాలలు వేసి, దుశ్శాలువ కప్పి సతీసమేతంగా ఘనంగా సత్కరించారు.

రాజకీయ నాయకుల ప్రశంస: ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, ఏ అధికారి అయిన ప్రజలతో మమేకమై పనిచేస్తేనే ప్రజలలో గుర్తింపు వస్తుందని నాయకులు అన్నారు. ఆ కోవకు చెందినవారే జాలప్ప అని వారు కొనియాడారు.

త్రికరణశుద్ధి సేవ: ఆయన 39 ఏళ్ల విధి నిర్వహణలో త్రికరణ శుద్ధిగా అవినీతికి తావులేకుండా పనిచేశారని ప్రముఖులు ఆయన సేవలను ప్రశంసించారు. ఆయనకు భగ వంతుడు అష్ట ఐశ్వర్యాలు అయస్సు ఆరోగ్యం శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.

పార్టీల ఐక్యత: ఈ కార్యక్రమంలో సీపీఐ, వైసీపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాలప్పకు అభినందనలు తెలిపారు. 1987లో జూలై 15న జాలప్ప క్లర్క్ గా విధినిర్వహణలో ప్రవేశించారు. నేడు పదివిరమణ చెందడం ఒక ప్రక్కన బాధాకరం మరో ప్రక్కన సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా ఒకే కార్యాలయంలో 39 ఏళ్లపాటు ప్రజలు మన్నలు పొందేలా పనిచేయడం విశేషంగా రికార్డు సాధించరని చెప్పవచ్చు అన్నారు. ఈకార్యక్రమంలో ఐపాస్పల్లి భంభం స్వామి, రామక్రిష్ణ స్వామి, కళ్యాణదుర్గం ఏడిసిసి బ్యాంక్ ,మేనేజర్, పనిభూషణ్, సూపర్వైజర్ పవన్ కుమార్, ప్రస్తుత చైర్మన్ చిత్రలింగ, మాజీ,చైర్మన్లు పార్వతమ్మ వన్నూరు రెడ్డి, వైసిపి నాయకులు అతావుల్లా, మాజీ సర్పంచ్, సుదర్శన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లికార్జున, పెద్ద నరసింహప్ప, వాల్మీకి మాజీ డైరెక్టర్, పాలాక్షి, రామ్మూర్తి, ఈరన్న ,సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నెల్లూరు జిల్లా నంబర్ వన్








**- కలెక్టర్ హిమాన్షు శుక్లను ప్రత్యేకంగా అభినందించిన సీఎం చంద్రబాబు**
**- శాఖల వారీగా అధికారులకు సీఎం ప్రశంసలు**

**నెల్లూరు, జూలై 1 : జనస ముద్రం జిల్లా ప్రతినిధి.**

రాష్ట్రంలో నెల్లూరు జిల్లాను అగ్రస్థానంలో నిలిపిన జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్ల, జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. బుధవారం చిల్లకూరు మండలం పున్నపువారి పాలెం లో జరిగిన "పేదల సేవలో ప్రజా వేదిక" కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాలో వివిధ శాఖల పనితీరును వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ,గత సంవత్సరం రెండో స్థానంలో ఉన్న నెల్లూరు జిల్లా ప్రస్తుతం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం విశేషమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను ప్రత్యేకంగా అభినందించారు.

అలాగే గూడూరు నియోజకవర్గం గత ఏడాది 88వ స్థానంలో ఉండగా ప్రస్తుతం 27వ స్థానానికి చేరుకోవడం అభినందనీయమని, భవిష్యత్తులో మరింత మెరుగైన స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

డ్రింకింగ్ వాటర్, అర్బన్ సేవలు, పట్టణాల్లో మౌలిక వసతులు, స్ట్రీట్ లైట్లు, అన్న క్యాంటీన్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ తదితర రంగాల్లో జిల్లా రాష్ట్ర సగటు కంటే మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. పింఛన్ల పంపిణీలో 91 శాతం ప్రజా సంతృప్తి నమోదుకావడం అభినందనీయమని పేర్కొంటూ డీఆర్డీఏ పీడీ నాగరాజ కుమారిని అభినందించారు.

గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధిలో మంచి ఫలితాలు సాధించిన పంచాయతీరాజ్ శాఖ అధికారులను అభినందించిన సీఎం, రీసర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి రాష్ట్రంలో ముందంజలో నిలిచిన రెవెన్యూ శాఖ అధికారులను ప్రత్యేకంగా ప్రశంసించారు.

సీఎంఆర్ఎఫ్, ఆర్వోఆర్ సేవలు, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ, ఎఫ్‌లైన్ సర్వే, దేవాదాయ శాఖ పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. ఆలయాల అభివృద్ధితో భక్తుల రద్దీ పెరిగిందని పేర్కొన్నారు. రవాణా శాఖ, ఆర్టీసీ సేవలు, రేషన్, దీపం పథకాల అమలులో జిల్లా మంచి పురోగతి సాధించిందన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు మెరుగ్గా ఉందని, ఆగస్టు 15 నుంచి ప్రజల ఆరోగ్య రక్షణ కోసం "సంజీవని" ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు వెల్లడించారు. వైద్యారోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ పనితీరును అభినందిస్తూ, ఫైర్ సర్వీసెస్ రాష్ట్ర సగటు కంటే 13 శాతం మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. జిల్లా అగ్నిమాపక అధికారి వాకా శ్రీనివాస్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల పనితీరు ప్రశంసనీయమని, గంజాయి నియంత్రణ, మహిళలపై నేరాల అరికట్టడంలో సమర్థవంతంగా పనిచేస్తున్నారని అభినందించారు.

పాఠశాల విద్య, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ సేవలు మెరుగ్గా ఉన్నాయని పేర్కొంటూ ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. వ్యవసాయ శాఖ పనితీరు కూడా ఎంతో బాగుందని, రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్న వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణిని ప్రశంసించారు.

బీసీ వెల్ఫేర్ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ సంస్థలు సానుకూల రేటింగ్ సాధించాయని తెలిపారు. జిల్లాలో యానాదులు అధిక సంఖ్యలో ఉన్నందున వారి సంక్షేమం కోసం ఐటీడీఏ సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు.

ఇరిగేషన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కాలేజీ విద్య, పీజీఆర్ఎస్, క్రీడలు, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు, మత్స్యశాఖ, గనులు మరియు భూగర్భశాఖ, ఇసుక పంపిణీ వ్యవస్థ, పేదల గృహాల నిర్మాణ కార్యక్రమాల్లో కూడా జిల్లా మంచి ఫలితాలు సాధించిందన్నారు.

అత్యంత ప్రాధాన్యత గల ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో మంచి పనితీరు కనబరిచిన జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లును అభినందించారు.

రాష్ట్రవ్యాప్తంగా 57 సేవల మూల్యాంకనంలో కేవలం రెండు సేవల్లో మాత్రమే జిల్లా స్వల్పంగా వెనుకబడి ఉందని, మిగిలిన అన్ని రంగాల్లో అద్భుత ఫలితాలు సాధించి రాష్ట్రంలో నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నాయకత్వంలో జిల్లా యంత్రాంగం ఆదర్శవంతంగా పనిచేసిందని ప్రశంసిస్తూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి ప్రతి సేవలో 90 శాతానికి పైగా సానుకూల రేటింగ్ సాధించాలని సీఎం చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు.

# భర్త చనిపోయిన రెండవ నెలకే నూతన పింఛన్ మంజూరు

## ఎస్ ఎండి షఫీ నాయక్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ , జూలై 01**

లక్కిరెడ్డిపల్లి టైన్ నందు ముగ్గరికి వీడో పెన్షన్ కింద భర్త చనిపోయిన రెండో నెలకి 4000 రూపాయలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లక్కిరెడ్డి పల్లె వ్యవసాయ మార్కెట్ చైర్మన్ డా.ఎస్ఎండి షఫీ నాయక్ చేతుల మీదుగా అందించారుఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమంలో 6 గ్యారెంటీలో పేదలకు పెన్షన్ అతి పెద్ద గ్యారెంటీ చెప్పిన వెంటనే 4000 రూపాయలు పెంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదవాడి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇంటి దగ్గరకే ప్రతి నెల పండగ వాతావరణం పింఛన్లు పంపిణీ చేయడం ఆనందదాయకమని తెలిపారు రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో భర్త చనిపోయిన నెలకే వితంతు పింఛను మంజూరు చేసిన ప్రజా నాయకుడు రాంప్రసాద్ రెడ్డి ప్రతి నెల కొత్త, కార్యక్రమం చేయడం ప్రజలలో నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం పెంచుతుందని తెలియజేశారు. నూతన పింఛన్లు తీసుకున్న వాళ్లు షేక్ రసీదా బేగం భర్త మహమ్మద్ భాష , గంపాల



నాగమ్మ, భర్త గంపాల రమణయ్య, పటాన్ మహబూబ్ నిషా, భర్త పటాన్ అల్లా ప్రకాష్, రాయచోటి నియోజకవర్గంలో రాంప్రసాద్ రెడ్డి ఆదరణ చూసి వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని షఫీ నాయక్ వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్ల ద్వారా పంచేవారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసిపి వారు పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఆగిపోతుందని ఇంటి వద్దకు తీసుకురారని దుష్ప్రచారం చేశారు కూటమి ప్రభుత్వం గత



ప్రభుత్వం కంటే మిన్నగా ప్రతి నెల మొదటి తేదీనే పంచిపెట్టి అవ్వ తాతలు, వికలాంగులు, దయాలసిస్ పేషెంట్లు మొహాలలో ఆనందం చూస్తున్నారు అని అన్నారుఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, మహమ్మద్, రిజ్వాన్ ముక్తార్ అహ్మద్,మల్లీ నాయుడు, రాజేష్, ప్రజలు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

- దావాజీగూడెంలో ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- దావాజీగూడెంలో 815 మందికి రూ.35 లక్షల పింఛన్లు పంపిణీ
- గన్నవరం నియోజకవర్గంలో 40,521 మందికి రూ.17.39 కోట్ల పింఛన్లు
- అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటాం : యార్లగడ్డ
- పోలవరంఏలూరు కాలువ అనుసంధానానికి రూ.38 కోట్ల నిధులు తీసుకొచ్చాం : యార్లగడ్డ
- సీఎంఆర్ఎఫ్ ద్వారా వేలాది మంది పేదలకు వైద్య సహాయం చేశాం : యార్లగడ్డ
- జూలై 15న గన్నవరంలో ఏఐ, మెషీన్ లెర్నింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం : యార్లగడ్డ
- హెచ్‌సీఎల్ సహకారంతో యువతకు ఉచిత ఏఐ శిక్షణ : యార్లగడ్డ
- అక్రమ మట్టి తవ్వకాలపై బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు : యార్లగడ్డ
- గన్నవరాన్ని రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : యార్లగడ్డ
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 95 శాతం స్థానాలు గెలవాలి: పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపు







**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం మండలం దావాజీగూడెంలో బుధవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులతో కలిసి గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అవ్వలు, తాతలను ఆప్యాయంగా పలకరిస్తూ స్వయంగా పింఛన్లు అందజేశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేయడం సంప్రదాయంగా మారిందన్నారు. గతంలో వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ జరిగేదని, ప్రస్తుతం ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు వరకు ప్రజల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు, అర్హులకు సకాలంలో పింఛన్లు అందుతున్నాయని పేర్కొన్నారు. దావాజీగూడెం గ్రామంలో 815 మంది లబ్ధిదారులకు రూ.35 లక్షల విలువైన పింఛన్లు పంపిణీ చేశామని చెప్పారు. గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా 40,521 మంది లబ్ధిదారులకు రూ.17.39 కోట్ల పింఛన్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. అర్హత ఉండి ఇంకా పింఛన్లు అందని నిరుపేదల వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారని, వచ్చే విడతలో వారికి కూడా పింఛన్లు మంజూరు చేస్తామని తెలిపారు. గత ఎన్నికల్లో ఈ గ్రామ ప్రజలు తనకు 2,700 ఓట్లకు పైగా మెజారిటీ ఇచ్చారని, అందుకే గ్రామ అభివృద్ధిని ప్రత్యేక బాధ్యతగా తీసుకుని పనిచేస్తున్నానని తెలిపారు. గన్నవరం సీహెచ్‌సీ ఆసుపత్రి అభివృద్ధికి సీఎస్ఆర్ నిధుల ద్వారా ఇప్పటికే రూ.4.50 కోట్లకు పైగా సమీకరించి అభివృద్ధి చేశామని, మరో రూ.2 నుంచి రూ.3 కోట్ల వరకు తీసుకొచ్చి ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. గత శాసనసభ్యుడి కార్యాలయం ఎదురుగా ఉన్న సీహెచ్‌సీ ఆసుపత్రి గతంలో దారుణ స్థితిలో ఉండేదని, కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా ఉండేవని విమర్శించారు. దావాజీగూడెం ప్రధాన రహదారి విస్తరణకు కలెక్టర్ సహకారంతో నిధులు తీసుకొచ్చామని, వ్యాపారులతో స్వయంగా మాట్లాడి వారి సహకారంతో రోడ్డు విస్తరణ చేపట్టామని తెలిపారు. గాంధీబొమ్మ సెంటర్‌ను అభివృద్ధి చేసి ట్రాఫిక్ సమస్యను గణనీయంగా తగ్గించామని చెప్పారు. గన్నవరం అంటే ప్రతికూల దృశ్యాలు కాకుండా హెచ్‌సీఎల్, అంతర్జాతీయ విమానాశ్రయం, అభివృద్ధి చెందిన గన్నవరం సెంటర్‌ను మీడియా, యూట్యూబ్ ఛానళ్లు ప్రజలకు చూపించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమాలు, సెటిల్‌మెంట్లు, మట్టి దోపిడీ, చెరువుల ఆక్రమణలు, భూ సమస్యలు పెరిగాయని ఆరోపించారు. 22-ఏ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు న్యాయం చేశామని, మర్లపాలెంతో పాటు పలు గ్రామాల భూ సమస్యలను పరిష్కరించామని చెప్పారు. పోలవరంఏలూరు కాలువ అనుసంధానానికి రూ.38 కోట్ల నిధులు తీసుకురావడంలో కృషి చేశానన్నారు. రెండు అన్న క్యాంటీన్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా వేలాది మంది పేదలకు వైద్య సహాయం అందించామని, గతంలో రాజకీయ కారణాలతో ప్రభుత్వ పథకాలకు దూరమైన అర్హులకూ ఇప్పుడు న్యాయం జరుగుతోందన్నారు. దేవాదాయ భూముల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. సీతారామస్వామి దేవస్థానం భూములను కాపాడి వెలగపూడిలో 6,500 గజాల భూమి కేటాయించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. తనకు అత్యంత సంతృప్తినిచ్చిన కార్యక్రమాల్లో ఇదొకటని పేర్కొన్నారు. నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. అందులో భాగంగా జూలై 15న గన్నవరంలో హెచ్‌సీఎల్ సహకారంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే ఉచితంగా ఈ తరహా శిక్షణ అందించే అరుదైన కేంద్రంగా ఇది నిలుస్తుందన్నారు. ఇంజినీరింగ్, బీఎస్సీ, బీకాం తదితర కోర్సులు పూర్తి చేసిన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. శిక్షణ అనంతరం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో ప్రముఖ ఐటీ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని గత ప్రభుత్వ హయాంలో హెచ్‌సీఎల్ సీఎస్ఆర్ నిధులను తమ నియోజకవర్గాలకు మళ్లించారని విమర్శించారు. ప్రస్తుతం ఆ నిధులను గన్నవరం అభివృద్ధికే వినియోగిస్తున్నామని, వెయ్యి మొక్కలతో గన్నవరాన్ని పచ్చదనంతో నింపే కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నామని తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో గతంలో జరిగిన అక్రమ మట్టి తవ్వకాల కారణంగా 53 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు రాష్ట్రాన్ని కలిచివేశాయని అన్నారు. చెరువుల ఆక్రమణలు, అక్రమ తవ్వకాలపై జరుగుతున్న విచారణల్లో జాప్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని, అవసరమైతే మరింత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. గత రెండేళ్లలో గన్నవరం నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో రెండు గంటల 42 నిమిషాల పాటు మాట్లాడినట్లు తెలిపారు. అమరావతి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద 76 మంది నిర్వాసితులకు ప్లాట్లు కేటాయించారని, ఇంకా పెండింగ్‌లో ఉన్న వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గన్నవరం అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం మాత్రమే కాదని, యువతకు ఉద్యోగాలు, పరిశ్రమలు, నాణ్యమైన విద్య, వైద్యం, ఆధునిక మౌలిక వసతులు కల్పించడమే నిజమైన అభివృద్ధి అని ఎమ్మెల్యే అన్నారు. గతంలో జరిగిన అవినీతి, అక్రమాలకు పూర్తిగా ముగింపు పలికి పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించాలని, కనీసం 95 శాతం స్థానాల్లో విజయం సాధించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ గన్నవరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో స్వర్ణలత, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు ఆకుల జయసత్య, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి, బుద్ధవరం గ్రామ టిడిపి అధ్యక్షులు బొప్పూడి ప్రవీణ్, కొమ్మురాజు సుధీర్, ఎన్ ఎస్ పి లెఫ్ట్ మెయిన్ కెనాల్ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, జనసేన పార్టీ నాయకులు చిమటా రవివర్మ, పట్చిపాల లక్ష్మణరావు, స్థానిక టీడీపీ నాయకులు జాస్తి శ్రీధర్, గొంది నరేంద్ర, బడుగు ఝాన్సీ, చోడవరపు ధర్మారావు, కొసరాజు రాంబాబు, గొంది శివకోటేశ్వరరావు, కారంపూడి సాంబశివరావు, నెట్టెం అనిల్, షేక్ కరీముల్లా, షేక్ చాన్ భాష (టైలర్), నక్కా సుబ్బారావు, కర్నాటి నాగార్జున, జిల్లా టీడీపీ నాయకులు కంభంపాటి లక్ష్మీ నరసమ్మ, జొన్నలగడ్డ సుధాకర్, నియోజకవర్గ టీడీపీ నాయకులు మోదుగుమూడి సత్యనారాయణ, మేడేపల్లి రమ, బుస్సే సరిత, జాస్తి రేణుక, బుస్సే నాగప్రసాద్, కొసరాజు సాయి, అన్నే హరికృష్ణ, చల్లగాలి సునీల్, జాస్తి మురళి, ముద్రబోయిన శ్రీనివాసరావు, యనమదల సతీష్, సవలం దినేష్, బోయపాటి మురళి కృష్ణ, కంచర్ల సూర్య, ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి, పాలడుగు మల్లికార్జునరావు, చిలకపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ కాలనీ లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, జూలై 1;**

పట్టణంలోని రాయవరం రోడ్డు లో గల చెన్నకేశవ కాలనీ 5వ వార్డు లో జూలై నెలకి సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్దినేటి శాంతి, 5వ వార్డు టీడీపీ నాయకులు ఆలేటి వాసు, సచివాలయం సిబ్బంది పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్



**లక్కీరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ జులై 1**

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ పంపిణీ కార్యక్రమం లక్కీరెడ్డిపల్లి మండల పరిధిలోని పందిళ్ళపల్లి, దపెపల్లి గ్రామాలలో బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రవాణా, యువజన,క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి ల ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ తెల్లవారుజామున 6 గంటల నుంచే లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ప్రభుత్వంపై ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇంటి వద్దకే పెన్షన్ అందించడంతో వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ మాట్లాడుతూ....అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు సేవ చేయడం పార్టీ లక్ష్యమని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఈనెల 3 నుండి 6 వరకు జిల్లాలో పర్యటన :-జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, జూలై 01 : జన సముద్రం జిల్లా ప్రతినిధి**

భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఈ నెల 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జూలై 3వ తేదీ (శుక్రవారం) ఉదయం 6.15 గంటలకు తిరుపతిలోని కోర్ట్‌యార్డ్ బై మారియట్ హోటల్ నుండి బయలుదేరి, ఉదయం 8.15 గంటలకు వెంకటాచలం మండలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌కు చేరుకుని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో బస చేస్తారని పేర్కొన్నారు.

జూలై 4వ తేదీ (శనివారం) వెంకటాచలం మండలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లోనే బస చేయనున్నారని తెలిపారు.

జూలై 5వ తేదీ (ఆదివారం) సాయంత్రం 5.00 గంటలకు నెల్లూరులోని వి.పి.ఆర్. కన్వెన్షన్ సెంటర్, గొలగమూడి రోడ్డులో నిర్వహించే "పుస్తక పరిచయం" కార్యక్రమంలో పాల్గొంటారు.

కార్యక్రమం అనంతరం వెంకటాచలం మండలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌కు చేరుకుని అక్కడే బస చేస్తారని పేర్కొన్నారు.

జూలై 6వ తేదీ (సోమవారం) ఉదయం 5.40 గంటలకు స్వర్ణభారత్ ట్రస్ట్ నుండి బయలుదేరి, ఉదయం 7.10 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి ఉదయం 7.55 గంటలకు ఇండిగో విమానంలో బయలుదేరి, ఉదయం 9.00 గంటలకు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నెల్లూరు, కావలి నగరవనాలను వర్చువల్ విధానంలో ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

**నెల్లూరు, జులై 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చేసిన 17 నగరవనాలు, ఎకో పార్కులు, ఎకో ట్రైల్స్, కమ్యూనిటీ ఆధారిత ఎకో టూరిజం కేంద్రాలను వర్చువల్ విధానంలో ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా అటవీ (టెరిటోరియల్) డివిజన్ పరిధిలో అభివృద్ధి చేసిన నెల్లూరు నగరవనం మరియు కావలి నగరవనంలను కూడా ఉప ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభించారు.

నెల్లూరు, కావలి నగరవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు స్థానిక ప్రజాప్రతినిధులు, అటవీశాఖ అధికారులు, ప్రజల సమక్షంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కె. మహబూబ్ బాషా, ఐఎఫ్ఎస్, సామాజిక అటవీ విభాగం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎం. నాగార్జున రెడ్డి, ఎస్ఎఫ్ఎస్, కావలి సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ పి. శ్రీకాంత్ రెడ్డి, నెల్లూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్. మాల్యాద్రి, కావలి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీమతి జి.ఎస్.ఎల్. సౌజన్యతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



అలాగే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి నెల్లూరు జిల్లా నుంచి ఈ రెండు నగరవనాల వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరవనాలు పట్టణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించడంలో, జీవవైవిధ్య పరిరక్షణలో, పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు సుస్థిర పట్టణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

నెల్లూరు, కావలి నగరవనాల ప్రారంభం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పట్టణ అటవీ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం విస్తరణ, ప్రజలకు మెరుగైన వినోద, విశ్రాంతి వనరుల కల్పన దిశగా మరో కీలక ముందడుగు వేసిందని అధికారులు తెలిపారు.

# పునపరి వారి పాళెం ను పారిశ్రా మిక వాడ గా అభివృద్ధి చేస్తా.

- రాష్ట్ర టీడీపీ కార్యదర్శి. ఎమ్మెల్యే. పాశిం. సునీల్ కుమార్..
- దేశంలోనే అతిపెద్ద ఫర్నిచర్ పార్క్ గూడూరు.
- పున్నపువారిపాలెం గ్రామానికి 4 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం..
- అటవీ శాఖ అనుమతులు ఇప్పించిన సియం చంద్రబాబుకి కృతజ్ఞతలు :ఎమ్మెల్యే డాక్టర్ పాశిం. సునీల్ కుమార్
- గూడూరు నియోజకవర్గం అభివృద్ధికి సియం సాయం మరువలేనిది.
- పీ4' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన సియం చంద్రబాబు గారికి కృతజ్ఞతలు.
- ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే చంద్రన్న సంకల్పం..
- గూడురు ఫర్నిచర్ పార్క్ ద్వారా 10 వేల మందికి ఉపాధి లభిస్తుంది..
- పున్నపువారిపాలెం ప్రజావేదిక సభను విజయవంతం చేసిన టీడీపీ టీమ్, అధికార బృందానికి కృతజ్ఞతలు.



**నెల్లూరు, జులై 1, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ఒకప్పుడు పెట్టుబడిదారులు రాష్ట్రం వదిలి పారిపోయారు. కానీ ఇప్పుడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో ఏపీని వెతుక్కుంటూ వస్తున్నారు“ అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు.నెల్లూరు జిల్లా పున్నపువారిపాలెంలో జరిగిన ప్రజావేదిక సభలో పాల్గొన్న ముఖ్య మంత్రి చంద్రబాబు కు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం లభించింది , సియం చంద్రబాబు రాక పురస్కరించుకొని అధికారులు, టీడీపీ నాయుకులు అన్నీ ఏర్పాట్లు చేసి జన సమూహం తో సభ ను సూపర్ సక్సెస్ చేశారు.కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి రోడ్‌మ్యాప్‌ను ప్రజల ముందుంచారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సాగుతున్న ‘పీ4‘ కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

సభలో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ...గూడూరు నియోజకవర్గంఅభివృద్ధికి సియం చంద్రబాబు కారణం అన్నారు.

పున్నపువారిపాలెంకు రోడ్డులేని పరిస్థితుల్లోఎన్ ఆర్ జి సి ద్వారా 4 కోట్ల రూపాయలు మంజూరు చేసి డబుల్ రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా అటవీ శాఖ అనుమతులు ఇప్పించి రోడ్డు నిర్మాణం చేపట్టిన అభివృద్ధి ప్రధాత సియం చంద్రబాబు అన్నారు.ఈ రోడ్డు నిర్మాణం తో ఈ ప్రాంతం లో భూములు రేట్లు మూడు రేట్లు పెరిగాయి అని తెలిపారు. పున పరి వారి పాళెం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తిరుపతి జిల్లా లో గూడూరు నియోజకవర్గం ను నెల్లూరు జిల్లా లో కలిపి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు మా చంద్రన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మరో సారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు. గూడూరు ఫ్లయిఓవర్ బ్రిడ్జి కి నిధులు మంజూరు చేయాలనీ, చిట్టమూరు మండలంలో త్రాగునీరుసమస్యనుతీర్చాలని,పున్నపువారిపాలెంబ్రిడ్జి , బాలిరెడ్డి పాళెంలో స్వర్ణ ముఖి నది పై బ్రిడ్జ్, కోట లో ఇంటి స్థలాలు ఇలా పలు సమస్యలు పై సియం నివేదిక అందిస్తాను అనీ తెలిపారు.సభను విజయవంతం చేసిన టీడీపీ బృందానికి, అధికారులుకు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం సియం చంద్రబాబు మాట్లాడుతూ...

దేశానికే ఆదర్శంగా నిలిచిన డ్వాక్రా సంఘాల తరహాలోనే, రాష్ట్రంలో ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. దేశానికి వచ్చే మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, పారిశ్రామిక అభివృద్ధిలో రాష్ట్రం టాప్‌లో దూసుకుపోతోందని చెప్పారు. ఇందులో భాగంగానే గూడూరులో దేశంలోనే అతిపెద్ద ‘మెగా ఫర్నిచర్ పార్క్‘ రాబోతోందని, దీని ద్వారా దాదాపు 10 వేల మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చంద్రబాబు ప్రకటించారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధితో పాటు పేదలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించి, సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ అందిస్తామని హామీ ఇచ్చారు.

# బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎన్సీసీకీ 50 మంది విద్యార్థులు ఎంపిక

**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ జూలై 1**

బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన 8వ తరగతి విద్యార్థుల కోసం ఈరోజు (జూలై 1, 2026) ఎన్సీసీ ఎంపికలు ఘనంగా నిర్వహించారు. ఈ ఎంపికలను 30వ బెటాలియన్ ఎన్సీసీ ఆధ్వర్యంలో నిర్వహించగా, పలు దశల్లో జరిగిన ఎంపిక ప్రక్రియలో మొత్తం 50 మంది విద్యార్థులు ఎన్సీసీకి ఎంపిక కావడం విశేషం.



ఈ ఎంపికల కార్యక్రమంలో 30వ బెటాలియన్, కడపకు చెందిన బి లలిత్ బాబు. రాజగోపాల్ రెడ్డి. సుబేదార్ ఏబి అనిల్ కుమార్ బిహెచ్ఎంఆర్ బాలకృష్ణ. శశి కుమార్. సిద్ధార్థ్. కే అంకయ్య పాల్గొని విద్యార్థుల శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పరిశీలించి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఎన్సీసీ విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించే గొప్ప వేదిక అని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ , ప్రిన్సిపల్ శ్వేత ఎంపికైన విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పీఈటీలు, ఎన్సీసీ సీటీఓ శ్రీనివాసులు రెడ్డి, మాధురి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆదర్శ ఆధ్యాత్మిక కేంద్రంగా ద్వారకాతిరుమల:
## రూ. 5 కోట్ల భారీ ప్రణాళికలతో ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జులై 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమలను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. రానున్న ఏడాది కాలంలో రూ. 5 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.



**ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...**

భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా పరిసరాలను తీర్చిదిద్దడం, ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడం, డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి మురుగునీటి సమస్య లేకుండా చేయడం వంటి పనులను సమగ్ర ప్రణాళికతో చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని రోడ్ల విస్తరణ పనులు చేపట్టనున్నామని తెలిపారు.

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రోడ్లకు అడ్డంగా ఉన్న ఆక్రమణలను నిబంధనల ప్రకారం తొలగిస్తామని, ఈ విషయంలో గ్రామస్థుల సహకారం కోరారు.సామాజిక సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, ఎస్సీ కాలనీలో రూ. 50 లక్షల వ్యయంతో అత్యాధునిక కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామని, వచ్చే వారమే దీనికి శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు.పర్యాటక అభివృద్ధిలో భాగంగా రూ. 2 కోట్ల వ్యయంతో కొండలింగయ్య చెరువును సుందరీకరించి, ప్రజలు మరియు భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించనున్నట్లు తెలిపారు.గోదావరి పుష్కరాలే లక్ష్యం రానున్న గోదావరి పుష్కరాల నాటికి ద్వారకాతిరుమల రూపురేఖలను పూర్తిగా మార్చివేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విశాలమైన రహదారులు, మెరుగైన తాగునీటి సరఫరా, ఆధునిక డ్రైనేజీ, పరిశుభ్రమైన పరిసరాలు మరియు భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం, దేవస్థానం మరియు ప్రజల సహకారంతో ద్వారకాతిరుమల అభివృద్ధికి కొత్త దిశను తీసుకువస్తామని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా ‘స్వచ్ఛ పథం’

**జన సముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూలై.01.**

మండలంలోని 22గ్రామ పంచాయితీల పరిధిలో ‘స్వచ్ఛ పథం‘ కార్యక్రమాన్ని బుధవారం విస్తతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గుడ్లవల్లేరు, చంద్రాలలో స్వచ్ఛ పథం కార్యక్రమంలో ఇమ్రాన్ ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించి,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు.






గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, సుధారాణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్, పారిశుధ్య కార్మికులు మరియు ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు.

మండలంలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఎండీఓ ఇమ్రాన్ ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటుసంబంధిత అధికారులకు తగు మార్గదర్శకాలు జారీ చేశారు. స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని అధికారులుఈసందర్భంగా ఇమ్రాన్ పిలుపునిచ్చారు.

# మాచర్ల పట్టణం లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల,జూలై 1;**

మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అదేశాల మేరకు మాచర్ల పట్టణం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపి పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొమెర అనంతరాములు, 90వ బూత్ ఇంఛార్జ్ బత్తుల నీలం రాజు, 91వ బూత్ ఇంచార్జ్ తిరుమల కొండ జమ్మలయ్య, 22వ వార్డ్ టిడిపి అధ్యక్షులు బత్తుల దుర్గారావు, సచివాలయం సిబ్బంది, అర్హులైన లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విందు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 1**

రాయచోటి నియోజకవర్గంలోని రామాపురం మండలం, హసనాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లపల్లిలో ఇరుగులమ్మ జాతర సందర్భంగా లిహరినాథ్ రెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన & క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులను ఆప్యాయంగా పలకరించి వారితో కలిసి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను, ఆత్మీయతను మరింత బలోపేతం చేస్తాయని మంత్రి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ గంగమ్మ దేవత ఆలయ పునః నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి మండిపల్లి





**రామాపురం జనసముద్రం న్యూస్ జూలై 1**

రాయచోటి నియోజకవర్గంలోని రామాపురం మండలం, చిట్లూరుగ్రామపంచాయతీ పరిధిలోని పాలన్నగారిపల్లిలో వెలసిన లిశ్రీ గంగమ్మ దేవత ఆలయం పునఃనిర్మాణానికి రూ.32 లక్షల సీఎజీఎఫ్ నిధులతో చేపట్టనున్న ఆలయ నిర్మాణ పనులకు లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన & క్రీడాశాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రత్యేక పూజల్లో పాల్గొనిలి ఆలయ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షించారు.

ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటిసి రమణ చేసిన సేవలు చిరస్మరణీయం..
## రమణ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన శ్రీకాంత్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ జులై 1**



రామాపురం మండలం బండపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటరెడ్డిగారి పల్లెకు చెందిన మాజీ ఎంపిటిసి రమణ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి బుధవారం వెంకటరెడ్డిగారిపల్లెకు చేరుకుని రమణ భౌతిక కాయానికి నివాళు లర్పించారు.అనంతరం రమణ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ఎంపిటిసి రమణ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మంచి వ్యక్తిత్వం కలిగిన నాయకుడని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించారని తెలిపారు. రమణ మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు





**మొగల్తూరు జూలై 1 జనసముద్రం**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం మోడీ గ్రామంలో వేంచేసియున్న శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం నందు బుధవారం ఉదయం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు అత్యంత వైభవముగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు భారీ అన్న సందర్భంగా ఏర్పాటు చేశారు. మోడీ గ్రామం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ప్రసాదమును స్వీకరించారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 400 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదమును స్వీకరించారు.

భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆయన నిర్వహణ కమిటీ సభ్యులు తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న మంగమ్మ





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల,జూలై 1;**

మాచర్ల పట్టణంలో జులై నెలకి సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు వేముల మంగమ్మ పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు సచివాలయం సిబ్బంది తో కలిసి పెన్షన్లు అందజేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

# దివ్యాంగురాలకు, వితంతువులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి



**నెల్లూరు, జులై 1, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం పున్నపువారిపాలెం గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి వెళ్లిన సీఎం చంద్రబాబు పద్మమ్మకు వితంతు పింఛను రూ.4 వేలు, దివ్యాంగురాలు తులశమ్మకు రూ.15,000 అందించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో సమావేశమై ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

# గ్రామ అభివృద్ధికి ప్రణాళిక ప్రత్యేక అధికారి త్రిశూలపాణి



**మొగల్తూరు జూలై 1 జనసముద్రం**
మొగల్తూరు గ్రామంలో ఆర్థిక వనరులు అభివృద్ధి పరుచుకునేందుకు గ్రామ సభల ద్వారా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని పేరుపాలెం సౌత్ గ్రామ ప్రత్యేక అధికారి, మొగల్తూర్ ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయము నందు ప్రభుత్వ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు చట్టభద్రతపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు ఈ సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి దశలో నడవాలంటే అభివృద్ధి పనులు ఏ విధముగా అమలు చేయాలో ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ అభివృద్ధి మరియు గ్రామపంచాయతీ ఆర్థిక ప్రగతి వంటి అంశాలపై ప్రత్యేక ప్రాధాన్యత గలదని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో సౌత్ గ్రామ కార్యదర్శి పినిపే కుమారి, మాజీ ఉపసర్పంచ్ తిరుమల ప్రకాష్,మాజీ సర్పంచ్ మేళం సౌమ్య సత్య రంగనాథ్, సొసైటీ మాజీ అధ్యక్షుడు సత్తినేని త్రిమూర్తులు, సత్తినేని బాబ్జి, గ్రామ సచివాలయ సిబ్బంది, వివిధ శాఖ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమల వివాదాస్పద భూమిపై ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కీలక ప్రకటన.

## ప్రభుత్వ ఆధీనంలోనే భూమి.. త్వరలో పూర్తిస్థాయి విచారణ.



గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల లక్ష్మీపురంలోని వివాదాస్పద భూమిపై గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు స్పందించారు. ఈ భూమికి సంబంధించి ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.
ప్రస్తుతం ఈ భూమి వివాదం ప్రభుత్వ పర్యవేక్షణలో ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.వివాదాస్పద భూమిని 'కమ్మవారి సేవా సంఘం' పేరు మీదకు మారుస్తూ జరిగిన మార్పులు ప్రభుత్వం దృష్టికి రాగానే, అధికారులు వెంటనే స్పందించారని ఎమ్మెల్యే వివరించారు. తప్పుగా జరిగిన ఆ నమోదును వెంటనే సరిచేశామని, ప్రస్తుతం భూమి ప్రభుత్వ ఆధీనంలోనే ఉందని స్పష్టం చేశారు.ఈ భూమి విషయంలో జరిగిన లోపాలు, డాక్యుమెంట్ల మార్పు వెనుక ఉన్న వ్యక్తులపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హామీ ఇచ్చారు. విచారణ అనంతరం బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.భూమికి సంబంధించిన అసలైన డాక్యుమెంట్లను రెవెన్యూ మరియు సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే, ఈ భూమిపై ప్రభుత్వం ఒక తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఆ ప్రక్రియ పూర్తికావడానికి కొంత సమయం పడుతుందని, అప్పటి వరకు వివాదాస్పద భూమి ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# 92శాతం సామాజిక పింఛన్ల పంపిణీ





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూలై.01.**
మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం 92శాతం పూర్తయ్యింది. సోమవారం మండలంలోని చంద్రాల, గుడ్లవల్లేరులో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు సిబ్బంది పింఛన్లను అందించారు.
మండలంలో మిగిలిన 8శాతం మంది లబ్ధిదారులకు కూడా త్వరితగతిన పెన్షన్లు అందజేసేందుకు సంబంధిత సిబ్బంది చర్యలు చేపట్టారని ఎంపీడీఓ ఇమ్రాన్ తెలిపారు. మండలంలోని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పెన్షన్ అందేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, సుధారాణి, టీడీపీ నాయకులు కోగంటి రాధాకృష్ణ, కాజ లక్ష్మణరావు, రంగబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై వెంకన్న భక్తులకు ఉచిత ప్రయాణం.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూలై.01.**
ఆ గ్రామానికి వెళ్లాలంటేనే మోకాలు లోతు గోతులతో నానా అగచాట్లు పడేవారు భక్తులు. మెయిల్ సంస్థ వారి చొరవతో ఆ గ్రామానికి రోడ్డు నిర్మించేసరికి భక్తులు తండోపతండాలుగా వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. అదే భక్తులకు ప్రయాణంలో ఎలాంటి అవరోధం ఏర్పడకుండా ఉండేందుకు మరొక సరికొత్త సదవకాశాన్ని మెయిల్ సంస్థ వారు ఏర్పాటు చేశారు. ఇకపై మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి కౌతవరం చెక్‌పోస్ట్ వద్ద నుంచి వెళ్లేందుకు భక్తులకు ఉచిత ప్రయాణం ఏర్పాటు చేశారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు ఎలక్ట్రిక్ బగ్గీని స్వామివారి ఆలయానికి బహుకరణగా ఇచ్చారు.



ఎలక్ట్రిక్ బగ్గీని క్రిష్ణారెడ్డి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని అందించినట్లు నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తెలిపారు. ఆ దంపతుల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# చంద్రబాబు కృషితోనే ఏపీకి దేశంలో రెండో స్థానం

**- రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న దూరదృష్టి నాయకుడు చంద్రబాబు**
**- నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**నెల్లూరు, జులై 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
చిల్లకూరు "పేదల సేవలో ప్రజా వేదిక" కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో అభివృద్ధి పరంగా ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలవడానికిముఖ్యమంత్రిశ్రీనారాచంద్రబాబునాయుడు కృషి, దూరదృష్టి, పరిపాలనా సామర్థ్యమే ప్రధాన కారణమని పేర్కొన్నారు.
రాష్ట్రఅభివృద్ధికోసంముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదని, రాష్ట్ర ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాల కల్పన కోసం ఆయన 24 గంటలూ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి పడుతున్న కష్టంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కనీసం 10 శాతం భాగస్వామ్యం అయినా రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.
గూడూరు ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని,



గూడూరు పరిసర ప్రాంతాల్లో రహదారులను బాగా అభివృద్ధి చేశారని తెలిపారు. గూడూరుకు ఇది ఒక అదృష్టమని పేర్కొన్నారు.
క్రిస్‌సిటీలో మూడు విడతల్లో 10 వేల ఎకరాల భూసేకరణ చేపట్టి భారీ పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా పెద్దఎత్తున పరిశ్రమలు రానున్నాయని, తొలి దశలో గ్లాస్ పరిశ్రమ, ఈథనాల్ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు. రానున్న రోజుల్లో అభివృద్ధి ఫలితాలు గూడూరు ప్రాంతంలో స్పష్టంగా కనిపిస్తాయని తెలిపారు.
నెల్లూరు జిల్లాలో అనేక పరిశ్రమలు ఏర్పాటు కానుండటంతో పాటు విమానాశ్రయం, బీపీసీఎల్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు కూడా జిల్లాకు కొత్త దిశానిర్దేశం చేయనున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా జిల్లాలో భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.
గూడూరు పరిసర ప్రాంతాల్లో వస్తున్న పరిశ్రమల కారణంగా యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గిపోతుందని, స్థానికంగానే పుష్కలమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. జిల్లాలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు కొరత లేకుండా ప్రభుత్వం కార్యాచరణ చేపడుతోందన్నారు.
రాష్ట్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పనిచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# దేదీప్యమానంగా శ్రీ వేంకటేశ్వరుని కల్యాణం.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.01.**
మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి కళ్యాణం భక్తుల భక్తి భావాలతో నడుమ దేదీప్యమానంగా ఒక వేడుకగా జరిగింది. మేఘా ఇంజినీరింగ్అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కళ్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవంలో పాల్గొని, వీక్షించి
తన్మయులయ్యారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా ఉత్సవ మూర్తులను కళ్యాణ మండపానికి తోడ్కొని వచ్చి



స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమం మొత్తం భక్తి పారవశ్యంతో సాగి, భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేసి, పుష్పాలతో అలంకరించిన మండపంలో కళ్యాణం జరిపారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కళ్యాణం ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ పీటలపై కూర్చొని భక్తులకు సకల వసతుల్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా స్వామివారితో పాటు భక్తులకు సైతం విశేష సేవలు అందిస్తున్న నిర్వాహకులు బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులను వేద పండితులు దువ్వాలువాలతో సన్మానించారు. మెయిల్ అధినేత క్రిష్ణారెడ్డి బంధుమిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనంతగిరిలో ఎకో ఫ్రెండ్లీ పర్యాటక భవనాల ప్రారంభం గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి: జనసేన మండల అధ్యక్షులు చిట్టం మురళి

**అనంతగిరి జనసముద్రం న్యూస్ జూలై 2**
అనంతగిరి: ప్రకృతి అందాలకు నిలయమైన అనంతగిరి మండలంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన ఎకో ఫ్రెండ్లీ పర్యాటక భవనాల ప్రారంభం స్థానిక ప్రజలకు, ముఖ్యంగా గిరిజన యువతకు ఎంతో మేలు చేస్తుందని జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి పేర్కొన్నారు.
జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఈ పర్యాటక భవనాలు ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్రకృతి సహజత్వాన్ని కాపాడే విధంగా నిర్మించిన ఈ భవనాలు అనంతగిరి పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తాయని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం దూరదృష్టితో కూడినఅభివృద్ధిచర్యగా నిలుస్తుందని కొనియాడారు.
ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎప్పటి నుంచో గిరిజన ప్రాంతాల అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పన, ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ సూచించిన ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగాన్ని బలోపేతం చేస్తోందని మురళి పేర్కొన్నారు. ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి స్థానిక యువత ఆర్థికంగా ఎదిగే అవకాశం కలుగుతుందని







ఆయన అన్నారు.
అనంతరం స్థానిక అటవీశాఖ డీఎఫ్‌వో శ్రీమతి ఉమామహేశ్వరి గారిని జనసేన పార్టీ సమన్వయకర్త చెట్టి చిరంజీవి, మండల అధ్యక్షులు చిట్టం మురళి మర్యాదపూర్వకంగా కలిసి అనంతగిరి అటవీ ప్రాంతంలోని రహదారుల దుస్థితి, గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రోడ్డు సౌకర్యాల కల్పన వంటి అంశాలపై వినతిపత్రం అందజేసి చర్చించారు.
డీఎఫ్‌వో ఉమామహేశ్వరి గారు ప్రజల సమస్యలను ఎంతో ఓర్పుతో విని, సంబంధిత అంశాలను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కార దిశగా చర్యలు తీసుకునేందుకు సానుకూలంగా స్పందించడం అభినందనీయమని చిట్టం మురళి తెలిపారు. ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ అధికారులు స్పందించడం వల్ల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆయన అన్నారు.
జిల్లా జాయింట్ కలెక్టర్ సమర్థ నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు గిరిజనప్రాంతాలఅభివృద్ధికి దోహదపడుతున్నాయని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం శుభపరిణామమని ఆయన కొనియాడారు.
ఈ కార్యక్రమంలో అనంతగిరి తహసీల్దార్ వీరభద్ర చారి,జడ్పీటీసీ గంగరాజు,ఎంపీపీ మితుల, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు పాంగి రవీంద్ర, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారావు,జనసేన నియోజకవర్గ ఐటీ ఇన్‌చార్జి నవీన్ కుమార్, రఘునాథ్, మండల కార్యదర్శి లక్ష్మణ్, బొంజు బాబు, ఎంపీటీసీ చెట్టి నీలవేణి, మాజీ సర్పంచ్ సింహాద్రి, జనసేన వీర మహిళ దివ్య, వీఎస్ఎస్ అధ్యక్షుడు చిన్నయ్య, అటవీశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెల్లవారుజామునే వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లు పంపిణీ

## లబ్ధిదారులతో కలిసి జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి

**అనంతగిరి జనసముద్రం న్యూస్ జులై 02**

అనంతగిరి: రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండలంలోని ఎగువ శోభ పంచాయతీ పరిధిలోని కమలాపురం, జాంగూడ, కొత్తవలస గ్రామాల్లో తెల్లవారుజామునే వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి పాల్గొని లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా చిట్టం మురళి మాట్లాడుతూ, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సమయానికి పెన్షన్ అందించడం ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు. తెల్లవారుజామునే ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందించడం వల్ల వృద్ధులు ఇబ్బంది పడకుండా సులభంగా తమ ఆర్థిక సహాయాన్ని పొందుతున్నారని పేర్కొన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలవాలనే లక్ష్యంతో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని చెప్పారు.





పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందించడం వల్ల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఎంతో ఉపశమనం కలిగిందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు పాంగి రవీంద్ర, జనసేన పార్టీ మండల కార్యదర్శి పాంగి లక్ష్మణ్, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మట్టం శ్యామ్, ప్రధాన కార్యదర్శి రమేష్, స్థానిక మాజీ సర్పంచ్ సింహాద్రి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గురుమూర్తి, వార్డు సభ్యులు సోమేల మధు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భీమన్న దొర, జనసేన నాయకులు మధు, మోస్య సురేష్ సచివాలయం సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్ అర్జున్, విలేజ్ సర్వేయర్‌తో పాటు పలువురు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో సజావుగా సాగిన ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమం లబ్ధిదారుల్లో ఆనందాన్ని నింపగా, ప్రజలకు మరింత చేరువగా సంక్షేమ సేవలను అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఇది నిదర్శనంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

## సొసైటీ చైర్మన్ నిప్పులేటి తారక రామారావు

**మొగల్తూరు, జూలై 1 జనసముద్రం**

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని సొసైటీ చైర్మన్ నిప్పులేటి తారక రామారావు అన్నారు. మొగల్తూరు గాంధీ బొమ్మ సెంటర్లో నిర్వహించిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ బహిరంగ సభలో ఆయన ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది . ఈ సందర్భంగా తారక రామారావు మాట్లాడుతూ, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందని పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, మొగల్తూరు లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి విజయోత్సవ సభకు భారీగా తరలివచ్చిన ప్రజలే నిదర్శనమని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు మరింత కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.







**మొగల్తూరు వెంప రోడ్డు ప్రస్తావన**

టెక్నికల్ ఇష్యూ వల్ల మొగల్తూరు వెంప ఆర్ అండ్ బి రహదారి పెండింగ్లో ఉందని అందువల్ల నియోజకవర్గంలో పెండింగ్ పనుల్లో ఇదొకటే నిలిచిందని త్వరలో దీన్ని సైతం కూటమి ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ చొరవ తో రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. రానున్న మూడు సంవత్సరాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతాయని ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని తారక రామారావు కోరారు. మరొక్క 20 సంవత్సరాల వరకు కూటమి ప్రభుత్వానికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 14,15,16 డివిజన్లకు సంబంధించి బి ఎల్ ఎ లతో ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించిన. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు, జులై 1, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు 14,15,16 డివిజన్లకు సంబంధించిన,బి ఎల్ ఎ లతో,వైస్సార్సీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నియోజకవర్గ ఎస్ ఐ ఆర్ వార్ రూమ్ కన్వీనర్ కొణిదల సుధీర్ తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బి ఎల్ ఎ లు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలపై చంద్రశేఖర్ రెడ్డి అవగాహన కల్పించారు .

బి ఎల్ ఎ లు అందరూ.. పార్టీ అందుబాటులోకి తీసుకువచ్చిన మై బూత్ మై ఓటర్ యాప్ ను తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోని వినియోగించుకోవాలని సూచించారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల ఓట్లు తొలగించకుండా,బి ఎల్ ఎ లు ఓటర్లను అవగాహన కల్పించాలని సూచించారు.

ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం..అందజేయడంలో అలసత్వం ప్రదర్శించకుండా ఫారం ఫిల్ చేయడంలో అవగాహన కల్పించాలని బి ఎల్ ఎ లకు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బి ఎల్ ఓ లను గుర్తిస్తే,వార్ రూమ్ కన్వీనర్ కొణిదల సుధీర్ ద్వారా ఈ ఆర్ ఓ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.

అనంతరం బి ఎల్ ఎ లకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న,సమస్యలు, సందేహాలను కొణిదల సుధీర్ నివృత్తి చేసివారికి తగిన సూచనలు చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న అనురాధ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జులై 1;**

మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణం లో బుధవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు పచ్చిపాల అనురాధ మున్సిపల్ కమిషనర్ వేణు బాబు, సచివాలయం సిబ్బంది తో కలిసి అర్హులైన లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేశారు.





## నేడు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి షెడ్యూల్ వివరాలు..!



జూలకంటి బ్రహ్మానందరెడ్డి,
మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు.

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, జులై 1;**

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు ఉదయం 10 గంటలకు దుర్గి మండలం, ధర్మవరం గ్రామంలో శ్రీ లక్ష్మమ్మ తల్లి, శ్రీ అంకాలమ్మ తల్లి వార్ల దేవాలయాల పున: ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని కోలగుట్ల రోడ్డులోని కుంట వద్ద వీబీ – జీ రాం జీ కార్యక్రమ ప్రారంభోత్సవంలో పాల్గొంటారని శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.









Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram